ప్రజాజ్యోతి
కరీంనగర్
రాజన్న సిరిసిల్ల, జగిత్యాల, పెద్దపల్లి
శుక్రవారం 7, ఆగస్టు 2026 www.prajajyothinews.com పేజీలు :10

## ప్రజలకు చేరువయ్యే సమర్థవంతమైన
# పోలీసింగ్ అందించాలి






# ఆయిల్ పామ్ సాగు లక్ష్యాన్ని చేరుకోవాలి

-డ్రిప్ ఏర్పాటు, మొక్కల నాటే ప్రక్రియ వేగవంతంగా పూర్తి చేయాలి
-రైతులకు విస్తృతంగా అవగాహన కల్పించాలి
-జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్
-ఆయిల్ పామ్ సాగు లక్ష్యంపై అధికారులతో సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్

రాజన్న సిరిసిల్ల ప్రతినిధి ఆగస్టు -06(ప్రజాజ్యోతి)జిల్లాలో నిర్దేశించిన ఆయిల్ పామ్ సాగు లక్ష్యాన్ని చేరుకోవాలని, డ్రిప్ సౌకర్యం కల్పించడం, మొక్కలు నాటే ప్రక్రియ వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు గురువారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో ఉద్యానవన, వ్యవసాయ శాఖ అధికారులు, ప్రి-యునిక్ కంపెనీ, డ్రిప్ కంపెనీల ప్రతినిధులతో ఆయిల్ పామ్ సాగు పురోగతి, లక్ష్యాన్ని చేరుకోవడంపై కలెక్టర్ సమీక్ష నిర్వహిం చారు.2026-27 ఆర్థిక సంవత్సరానికి జిల్లాకు ఆయిల్ పామ్ మొక్కలు నాటే ప్రక్రియ వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ అధికాంలను ఆదేశించారు. లక్ష్య సాధనలో ప్రతి అధికారి బాధ్య

## సోలార్ విద్యుత్ ప్లాంట్ పనులు త్వరితగతంగా పూర్తి చేయాలి

– జిల్లా జిల్లా కలెక్టర్ శ్రీ కోయ శ్రీ హర్ష



కాల్వ శ్రీరాంపూర్ శ్రీరాంపూర్. ఆగస్టు 6 (ప్రజా జ్యోతి) కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలోని. పాండవుల గుట్టపై పిఎం కుసుం పథకం కింద నూతనంగా నిర్మిస్తున్న1 మెగా వాట్ల విద్యుత్ ప్లాంటేషన్ ను.జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష.గురువారం రోజున పరిశీలించారు. మిగతా పనులు వెంటనే పూర్తిచేసి ఈ నెలలో ప్రారంభించే విధంగా చూడాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. నాణ్యత లోపించకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దారు రాపల్లి రాముడు. సింగిల్ విండో చైర్మన్ చదువు రాంచంద్రారెడ్డి. ఎంపీడీవో ఆర్ సురేందర్ .తదితరులు పాల్గొన్నారు.




## గ్రేవ్, పోక్సో కేసుల్లో నాణ్యమైన దర్యాప్తుతో నిందితులకు శిక్షలు పడేలా చర్యలు తీసుకోవాలి.

-వేములవాడకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పటిష్ట భద్రత, ట్రాఫిక్ నిర్వహణ చేపట్టాలి.
-వేములవాడ సబ్ డివిజన్ కార్యాలయాన్ని సందర్శించిన రాజన్న జోన్-3 డీఐజీ సన్‌ప్రీత్ సింగ్, ఐపీఎస్.

## ఆపదలో అండగా నిలిచిన రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

- 7 లక్షల 50 వేల విలువగల ఎల్ఓసి మంజూరు చేసిన రాష్ట్ర ప్రభుత్వ విప్



# అంగన్వాడీ కేంద్రంలో అన్నప్రాసన



**గంభీరావుపేట ఆగస్టు 6 (ప్రజా జ్యోతి);** ప్రపంచ తల్లిపాల వారోత్సవాల కార్యక్రమంలో భాగంగా గంభీరావుపేట మండలంలోని మల్లు పల్లె, జగదాంబ తండా, దమ్మన్నపేట గ్రామాలలో గురువారం తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ జి కళావతి తల్లిపాల ఆవశ్యకత గురించి తల్లులకు వివరించడం జరిగింది. బిడ్డ పుట్టిన గంట లోపు ముర్రుపాలు పట్టాలని ఆరు నెలల వరకు కేవలం తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని ఆరు నెలలు నిండిన పిల్లలకి అనుబంధ ఆహారం మరియు తల్లిపాలను యధావిధిగా కొనసాగించాలని తెలియజేయడం జరిగింది అలాగే గురువారం షెడ్యూల్ ప్రకారం పిల్లలకు ఆహారం తీసుకునే ముందర అంగన్వాడీ టీచర్లు ఆయాలు తల్లులందరు కూడా పిల్లలకి చేతులను శుభ్రంగా కడగాలని హ్యాండ్ వాష్ గురించి పిల్లలకి తెలియజేయాలని చెప్పడం జరిగింది కార్యక్రమంలో సర్పంచు బొల్లు సత్తయ్య, ఉప సర్పంచు మరాటి బూదయ్య , అలాగే సర్పంచు దుంపల చంద్రశేఖర్ రెడ్డి , ఉప సర్పంచు అమీద్ , పంచాయతి సెక్రటరీ శిరీష అంగన్వాడీ టీచర్లు, ఏఎన్ఎం రాణి, ఆశాలు దేవలక్ష్మి తో పాటు తల్లులు పాల్గొన్నారు.

# కోర్టు ఉద్యోగాలు సాధించిన బీసీ స్టడీ సర్కిల్ విద్యార్థులు...



**సిరిసిల్ల టౌన్ ఆగస్టు 06 ప్రజాజ్యోతి న్యూస్:** బిసి స్టడి సర్కిల్ రాజన్న సిరిసిల్ల ఆధ్వర్యంలో ఉచిత కోచింగ్ తీసుకున్న అభ్యర్థులు గురువారం విడుదల చేసిన కోర్టు ఉద్యోగ ఫలితాల్లో ఉద్యోగాలు సాధించిన అభ్యర్థులు కొత్త కొండ కావ్య శ్రీ, లింగంపెల్లి మానస, గసికంటి ప్రత్యూషలను బీసీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ జెల్ల వెంకట స్వామి, సిబ్బంది సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా డైరెక్టర్ వెంకట స్వామి మాట్లాడుతూ విధి నిర్వహణలో బాధ్యతగా ఉండి ఇంతటితో ఆగి పోకుండా ఉన్నత ఉద్యోగాలు సాధించి ఉన్నత స్థాయిలో ఉండాలని చెప్పారు. జిల్లాలోని నిరుద్యోగ అభ్యర్థులు బీసీ స్టడీ సర్కిల్ రాజన్న సిరిసిల్ల ఆధ్వర్యంలో ఉచిత శిక్షణ ఇస్తున్న గ్రూప్ 1,2,3,4, బ్యాంకింగ్, ఆర్ఆర్.బి, ఎస్ఎస్సి, పోలీసు ఉద్యోగాలకు 125 రోజుల ఉచిత శిక్షణ ఫౌండేషన్ కోర్స్ ను, హైదరాబాద్ లో సివిల్స్ ఉచిత కోచింగ్ ను సద్వినియోగం చేసుకొని ఉద్యోగాలు సాధించాలని డైరెక్టర్ జెల్ల వెంకటస్వామి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ హరీష్ ,సురేష్, కిరణ్మయి, దివ్యలు పాల్గొన్నారు.

# ఆరోగ్యవంతమైన శిశువు ఎదుగుదలకు తల్లిపాలే ఉత్తమం





**ముస్తాబాద్, ఆగస్టు 6: ( ప్రజా జ్యోతి ):** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న తల్లిపాల వారోత్సవాలు సందర్భంగా గురువారం రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం పోతుగల్ గ్రామంలో తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ శ్రీమతి పెద్దిగారి యాదమ్మ శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో తల్లిపాల విశిష్టత, శిశు ఆరోగ్యంలో వాటి పాత్రపై విస్తృతంగా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, పుట్టిన వెంటనే బిడ్డకు ఇచ్చే ముర్రుపాలు తొలి రోగనిరోధక టీకా వంటివని, తల్లిపాలు శిశువు శారీరక, మానసిక ఎదుగుదలకు ఎంతో దోహదపడతాయని తెలిపారు. పుట్టినప్పటి నుంచి ఆరు నెలల వరకు బిడ్డకు కేవలం తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని, తల్లిపాలపై ఉన్న అపోహలను విడిచిపెట్టి ప్రతి తల్లి తన బిడ్డ ఆరోగ్యాన్ని కాపాడేందుకు తల్లిపాలనే ఉత్తమ ఆహారంగా అందించాలని సూచించారు. అలాగే అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా గర్భిణులు, బాలింతలకు అందజేస్తున్న గుడ్లు, పాలు, పప్పుధాన్యాలు, బాల అమృతం వంటి పౌష్టికాహార పదార్థాలను సక్రమంగా వినియోగించుకోవాలని, తల్లి ఆరోగ్యం బాగుంటేనే శిశువు ఆరోగ్యంగా ఎదుగుతాడని వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు గీత, భాగ్య, గంగాలక్ష్మి, ఏఎన్ఎం రేఖ, ఆయాలు, ఆశా కార్యకర్తలు, గ్రామంలోని తల్లులు, గర్భిణులు, బాలింతలు మరియు పసిపిల్లలు పాల్గొని తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన పొందారు.

# హర్ ఘర్ తిరంగ్ యాత్ర విజయవంతం చేయండి

**– వేములవాడ బీజేపీ అర్బన్ అధ్యక్షుడు, బుర్ర, శేఖర్**



**వేములవాడ, ఆగస్టు, 6: ప్రజాజ్యోతి.** వేములవాడ అర్బన్ మండల భారతీయ జనతా పార్టీ మం డల అధ్యక్షుడు బుర్ర. శేఖర్ ఆధ్వర్యంలో మండల పార్టీ కార్యాలయం నంది కమాన్ చౌరస్తాలో మండల కార్యవర్గ సమావేశం మరియు హర్ ఘర్ తిరంగ యాత్ర కీ సంబంధించి మండల నాయకులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెపి రాజన్న సిరిసిల్ల జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు పల్లం అన్నపూర్ణ గారు హాజరైనారు పార్టీ బలోపేతం హర్ ఘర్ తిరంగ యాత్ర కార్యక్రమానికి సంబంధించి పలు విషయాలు చర్చించడం జరిగిందిఈ సమావేశంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ చింతపల్లి వెంకటేశ్వరరావు, జిల్లా మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలు తుమ్మల రాజవ్వ, జిల్లా మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి మంత్రి సంతోష, మండల ఉపాధ్యక్షులు ఎరుగొక్కుల రమేష్, మండల కార్యదర్శి సంజీవరెడ్డి, సీనియర్ నాయకులు సురువు వెంకట్, రేగుల పరశు రాం, అంజన్న యాదవ్, గుగ్గిళ్ళ శేఖర్ గౌడ్, చల్ల నర్సయ్య, పెరంగని మల్లేశం, పోచంపల్లి భాను, పల్లెబోయిన శేఖర్, బూత్ అధ్యక్షులు ఎడ్ల హరీష్, లింగంపల్లి సాయికృష్ణ, చింతకుంట నర్సయ్య , కంసాని రాము, మధు, తుమ్మల సైర్ నాథ్, తదితరులు పాల్గొన్నారు

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలు



**చొప్పదండి, ఆగస్టు 6 (ప్రజా జ్యోతి):** చొప్పదండి లయన్స్ క్లబ్ అధ్యక్షుడు వల్లాల జగన్ ఆధ్వర్యంలో గురువారం స్థానిక ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఉన్న అంగన్వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. బాలింతలకు తల్లిపాల ప్రాముఖ్యతను వారికి తెలియజేస్తూ వారికి పౌష్టికాహార కిట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి దూస రాము, చొప్పదండి సీనియర్ లయన్స్ వల్లాల కృష్ణ హరి, కొల్లూరి ఆనందం, పెద్ది లక్ష్మీకాంతం,కొల్లూరి జితేందర్, తొడుపునూరి సత్యనారాయణ, నలుమాచు సుధాకర్, దూస కైలాస పతి ,కోడూరు కృష్ణమూర్తి, అంగన్వాడి కేంద్రం టీచర్ వీరబత్తిని మల్లేశ్వరి పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమ సారథి జయశంకర్ జయంతి

**– నివాళులు అర్పించిన వేములవాడ టౌన్ పోలీస్ సిబ్బంది**

**వేములవాడ, ఆగస్టు, 6: ప్రజాజ్యోతి.** వేములవాడ టౌన్ పోలీస్ స్టే షన్‌లో తెలంగాణ సిద్ధాంత కర్త, మహనీయుడు ప్రొఫెసర్ కొత్త పల్లి. జయశంకర్ జయంతి సందర్భంగా వేములవాడ పట్ట ణ సర్కిల్ ఇన్స్పెక్టర్ వీరప్రసాద్ ఆధ్వర్యంలో పోలీస్ లు ఘనం గా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వేములవాడ టౌన్ పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ వీర ప్రసాద్, ఎస్ఐలుశ్రీనివాస్, రామ్మోహన్ తో పాటు పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొని, ప్రొఫెస ర్ జయ. శంకర్, చిత్రపటానికి పూలమాల లు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సి.ఐ, వీర ప్రసా ద్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర సాధనలో ప్రొఫెసర్ జయ శంకర్ సార్ చేసిన సేవలు చిర స్మరణీయమని, వారి ఆశయా లు భావితరాలకు ఆదర్శంగా నిలుస్తాయని అన్నారు. తెలంగాణ ప్రజల ఆత్మగౌరవం కోసం ఆయన చేసిన కృషిని ప్ర తి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకో వాలని సూచించారు.



## వేములవాడ రూరల్ పోలీస్ స్టేషన్లో ఆచార్య ప్రొ.కొత్తపల్లి జయశంకర్ సార్ జయంతి వేడుకలు

### నివాళులుఅర్పించినవేములవాడరూరల్,ఎస్.ఐవెంకట్రాజం



**వేములవాడ,ఆగస్టు,6:ప్రజా జ్యోతి.** వేములవాడ రూరల్ పోలీస్ స్టేషన్లో ప్రొఫెసర్ జయశంకర్ గారి జయంతి సందర్భంగా వేములవాడ రూరల్ ఎస్ ఐ వెంకట్రాజం ఆయన చిత్ర పటానికి పోలీస్ సిబ్బందితో కలసి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా ఎస్ ఐ వెంకట్రాజం మాట్లాడుతూ.. సిద్ధాంతకర్తగా తెలంగాణ ప్రజల ఆకాంక్ష కోసం తన జీవిత కాలం రాష్ట్ర సాధనకే త్యాగం చేసిన మహనీయుడని కొనియాడారు. ఆరు దశాబ్దాల పాటు తెలంగాణ రాష్ట్ర ఆవశ్యకతను ప్రపంచానికి చాటిచెప్పి ఉద్యమ స్ఫూర్తితో ప్రజలను చైతన్యం చేసిన గొప్ప వ్యక్తి అన్నారు. ఆయన జీవితం నేటి యువతకు ఆదర్శప్రాయం, స్ఫూర్తిదాయకమన్నారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్స్ బాపు రెడ్డి,శంకర్ కానిస్టేబుల్ లు నరహరి, రాజశేఖర్,సంతూ,లతీఫ్, వినయ్, దేవరాజం హోమ్ గార్డ్ ఇలియాస్ పాల్గొన్నారు..

## ఎల్లారెడ్డిపేట పోలీస్ స్టేషన్లో ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు....

**ఎల్లారెడ్డి పేట జూలై 6 (ప్రజా జ్యోతి)** ఎల్లారెడ్డి పేట మండలంలోని కేంద్రంలో సర్కిల్ ఇన్స్పెక్టర్ కార్యాలయంలో తెలంగాణ సిద్ధార్థ కర్త ప్రొఫెసర్ జయశంకర్ జయంతిని సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటేష్ నిర్వహించారు. ఫోటోకు పూలమాలు వేసి వందన సమర్పణ చేశారు . ఈ కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు తమ ఆశయ సాధనలో ఎల్లప్పుడూ నడుచుకుంటామని వందన సమర్పణ చేశారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు



**ఇల్లంతకుంట, ఆగస్టు 6(ప్రజా జ్యోతి)**రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో తెలంగాణ సిద్ధాంతకర్త, ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జయంతి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ దేవరాజం, అధ్యాపకులు ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ దేవరాజం మాట్లాడుతూ, ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రొఫెసర్ జయశంకర్ తన జీవితాంతం కృషి చేశారని పేర్కొన్నారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షలను ప్రపంచానికి చాటి చెప్పిన మహనీయుడు ఆయనని కొనియాడారు. విద్యార్థులు జయశంకర్ ఆశయాలను ఆదర్శంగా తీసుకొని సమాజాభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు నయీముద్దీన్, మల్లారెడ్డి, శ్రీనివాస్, రమేష్, లక్ష్మణ్, కిశోర్, శంకరయ్య, రాజశేఖర్, లింగమూర్తి, కుమారస్వామి, కళాశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# వరి విత్తనాలు వెంటనే అందుబాటులో ఉంచాలి.. లేకుంటే రైతుల పక్షాన ఉద్యమం: బీఆర్ఎస్ హెచ్చరిక

**ముస్తాబాద్, ఆగస్టు 6: ( ప్రజా జ్యోతి ):** రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రంలోని రైతు వేదికలో బీఆర్ఎస్ పార్టీ యూత్ మండల అధ్యక్షుడు శీలం స్వామి ఆధ్వర్యంలో వ్యవసాయ అధికారిణికి వినతిపత్రం అందజేశారు. రైతులకు వరి విత్తనాలను వెంటనే ఫర్టిలైజర్ దుకాణాల ద్వారా అందుబాటులో ఉంచాలని వారు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ, వర్షాకాలం ప్రారంభంలో వర్షాలు లేకపోవడంతో రైతులు వరి సాగును ఆశించిన స్థాయిలో చేపట్టలేదన్నారు. అయితే ఇటీవల కురిసిన వర్షాలతో రైతులు వరి విత్తనాల కోసం ఫర్టిలైజర్ దుకాణాలకు వెళ్లగా ఎక్కడా విత్తనాలు అందుబాటులో లేకపోవడం ఆందోళన కలిగిస్తోందని పేర్కొన్నారు. వ్యవసాయ శాఖ అధికారులు ఫర్టిలైజర్ దుకాణాల్లో వరి విత్తనాలను విక్రయించవద్దని ఒత్తిడి తెచ్చారని, దీంతో దుకాణాల్లో ఉన్న విత్తనాలను తిరిగి కంపెనీలకు పంపించారని ఆరోపించారు. ఈ విషయంపై రైతుల తరఫున వ్యవసాయ అధికారిణికి వినతిపత్రం సమర్పించినట్లు తెలిపారు. ఇది కేవలం ముస్తాబాద్ మండల సమస్య మాత్రమే కాదని, రాష్ట్రవ్యాప్తంగా రైతులకు వరి విత్తనాలు అందుబాటులో లేకుండా కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తోందని బీఆర్ఎస్ నాయకులు విమర్శించారు. నీటి వనరులు ఉన్నప్పటికీ రైతులు వరి, పత్తి సాగు చేయకుండా కందులు, పెసర్లు, బబ్బెర్లు వంటి పంటల వైపు మళ్లించాలని ప్రభుత్వం ప్రయత్నిస్తోందని ఆరోపించారు. కేసీఆర్ హయాంలో రైతులకు



అవసరమైన విత్తనాలు, ఎరువులు సకాలంలో అందేవని, ప్రస్తుతం రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. రైతులు వరి సాగు చేయకుండా అడ్డుకోవడం ద్వారా భవిష్యత్తులో ఎరువులు, పంట కొనుగోలు వంటి అంశాలపై ప్రభుత్వంపై ఒత్తిడి రాకుండా చూడాలనే ఉద్దేశంతో ప్రభుత్వం వ్యవహరిస్తోందని ఆరోపించారు. రానున్న రెండు మూడు రోజుల్లో ఫర్టిలైజర్ దుకాణాల్లో వరి విత్తనాలను అందుబాటులో ఉంచకపోతే రైతుల పక్షాన బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఉద్యమాన్ని చేపడతామని నాయకులు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ పట్టణ పార్టీ అధ్యక్షుడు రాచమడుగు సంతోష్ రావు, రాష్ట్ర నాయకులు మెంగని మనోహర్, గూడూరి భరత్, యూత్ పట్టణ అధ్యక్షుడు మిరుదొడ్డి యాదగిరి, సుంచు గణేష్, వెంకటేష్, రైతులు రేసు కిషన్, నాయక్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లు వెంటనే విడుదల చేయాలి

### -: బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షుడు కుండె గణేష్



**పెద్దపల్లి ప్రతినిధి, ఆగస్టు 6 ప్రజా జ్యోతి:** తెలంగాణ రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లను వెంటనే విడుదల చేయాలని భారతీయ జనతా యువమోర్చా (బీజేవైఎం) రాష్ట్ర అధ్యక్షుడు కుండె గణేష్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం మంచిర్యాల జిల్లాలో నిర్వహించనున్న విద్యార్థుల ఆందోళన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వెళ్తున్న సందర్భంగా పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని కమాన్ చౌరస్తా వద్ద బీజేవైఎం నాయకులు ఆయనకు ఘన స్వాగతం పలికి శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా కుండె గణేష్ మాట్లాడుతూ, రాష్ట్రంలోని సుమారు 40 లక్షల మంది విద్యార్థులకు అందాల్సిన రూ.15 వేల కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లను ప్రభుత్వం తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. తమ హక్కులను కోరుతున్న విద్యార్థులను "క్రిమినల్ వేస్ట్"గా అభివర్ణించడం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అహంకారానికి, విద్యార్థుల పట్ల నిర్లక్ష్య వైఖరికి నిదర్శనమని విమర్శించారు. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో విద్యార్థుల పాత్ర ఎంతో కీలకమైందని గుర్తు చేసిన ఆయన, విద్యార్థుల త్యాగాల ఫలితంగానే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందన్నారు. గత టీఆర్ఎస్ ప్రభుత్వం, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం రెండూ కూడా విద్యార్థుల పట్ల అన్యాయం చేశాయని ఆరోపించారు. విద్యార్థులు ఉద్యమాలు చేయకపోయి ఉంటే తెలంగాణ రాష్ట్రం ఏర్పడేదే కాదని, ఆ విషయాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం గుర్తుంచుకోవాలని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లను విడుదల చేసి విద్యార్థులు ఉన్నత విద్యను కొనసాగించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. లేకపోతే రాష్ట్రవ్యాప్తంగా బీజేవైఎం ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రీయింబర్స్‌మెంట్ కన్వీనర్ రామగిరి అఖిల్ కుమార్, ఉప్పు కిరణ్, శివంగారి రాజేష్, ఊషణ అన్వేష్, రాజం మహంత్ కృష్ణ, ముస్త్యాల సంతోష్ కుమార్, భూతగడ్డ రాజ్ కుమార్, బొడ్డుపల్లి శ్రీనివాస్, దరుగుల రమేష్, సింగె శివసాయి, రేండ్ల వేణు, మధుకరన్, బొమ్మగోని శ్రీరామ్, హర్ష, దువ్వాసి విశాల్, దండ సతీష్, బెల్లాల వంశీ, మనోజ్, వినోద్, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుకు .దిశచూపిన మహామేధావి.

### – ఎంపీడీవో ఆర్ .సురేందర్.

**కాల్వ శ్రీరాంపూర్ ఆగస్టు 6 (ప్రజా జ్యోతి)** కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలోని . మండల పరిషత్ కార్యాలయం ముందు. గల ఆవరణలో ప్రొఫెసర్ జయశంకర్ జన్మదిన వేడుకలను గురువారం రోజున ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో సూపర్డెంట్ శ్రీధర్ .ఏపిఓ మంజుల. సీనియర్ అసిస్టెంట్ రంగు రవి. జూనియర్ అసిస్టెంట్ భాగ్యలక్ష్మి. టైపిస్టు లక్ష్మణ్. తదితరులు పాల్గొన్నారు.



## ఆచార్య జయశంకర్ తెలంగాణ ఉద్యమానికి దిక్సూచి: దాసరి మనోహర్ రెడ్డి



**పెద్దపల్లి, ప్రతినిధి ఆగస్టు 6 ప్రజా జ్యోతి:** తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధన ఉద్యమానికి ప్రొఫెసర్ ఆచార్య జయశంకర్ దిక్సూచిలా మారి ఉద్యమానికి దిశానిర్దేశం చేసిన మహనీయుడని పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. ఆచార్య జయశంకర్ 92వ జయంతి సందర్భంగా గురువారం పెద్దపల్లిలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించిన వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా దాసరి మనోహర్ రెడ్డి మాట్లాడుతూ, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో తెలంగాణ ప్రాంతం సాగునీరు, తాగునీరు, నిధులు, ఉద్యోగ నియామకాల విషయంలో ఎదుర్కొన్న వివక్షను ప్రజలకు అర్థమయ్యేలా శాస్త్రీయంగా వివరించిన గొప్ప మేధావి ఆచార్య జయశంకర్ అని కొనియాడారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడితేనే ఈ ప్రాంతం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందనే నమ్మకాన్ని ప్రజల్లో నింపి ఉద్యమ స్ఫూర్తిని రగిలించిన మహోన్నత వ్యక్తిగా ఆయన చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయారని అన్నారు. 1969 తెలంగాణ ఉద్యమంతో పాటు అంతకుముందు జరిగిన నాన్-ముల్కీ ఉద్యమం, "సాంబార్-ఇడ్లీ గోబ్యాక్" ఉద్యమాల్లోనూ ఆచార్య జయశంకర్ చురుకుగా పాల్గొన్నారని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్ర సమితి ఏర్పాటులో పార్టీ అధినేత కె. చంద్రశేఖరరావుకు సలహాదారుగా, మార్గదర్శిగా కీలక పాత్ర పోషించారని తెలిపారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర అవసరాన్ని వివరిస్తూ పలు పుస్తకాలు రచించి యువతలో ఉద్యమ చైతన్యాన్ని పెంపొందించారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ నూనెటి సంపత్, కౌన్సిలర్ వెన్నం సుజాత రవీందర్, బీఆర్ఎస్ నాయకులు పెంచాల శ్రీధర్, పూదరి చంద్రశేఖర్, రేవల్లి స్వామి, బాలసాని ఈశ్వర్ గౌడ్, కిషోర్, కాసిపాక వాసు, మొఖీం, కుంభం రాజు, బాబా మనోజ్, సంతు, రాకేష్, కుంట శ్రీకాంత్ పాల్గొన్నారు.

## ఎల్లారెడ్డిపేట పోలీస్ స్టేషన్లో ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు....



**ఎల్లారెడ్డిపేట జూలై 6 (ప్రజా జ్యోతి)** ఎల్లారెడ్డిపేట మండలంలోని కేంద్రంలో సర్కిల్ ఇన్స్పెక్టర్ కార్యాలయంలో తెలంగాణ సిద్ధార్థ కర్త ప్రొఫెసర్ జయశంకర్ జయంతిని సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటేష్ నిర్వహించారు. ఫోటోకు పూలమాలు వేసి వందన సమర్పణ చేశారు . ఈ కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు తమ ఆశయ సాధనలో ఎల్లప్పుడూ నడుచుకుంటామని వందన సమర్పణ చేశారు.

## విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ ప్రభుత్వం వెంటనే చెల్లించాలి..

### – బిజెపి మండల అధ్యక్షుడు కోడె రమేష్



**గంభీరావుపేట ఆగస్టు 6 (ప్రజా జ్యోతి) ;** భారతీయ జనతా పార్టీ గంభీరావుపేట మండల కేంద్రంలో గురువారం భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు కోడె రమేశ్ ఆధ్వర్యంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సంతకాల సేకరణ అనంతరం నాయకులు మాట్లాడుతూ "పేద విద్యార్థులకు ఉన్నత విద్యను అందించాల్సిన బాధ్యతను గాలికొదిలేసి, ఫీజు రీయింబర్స్‌మెంట్ 15000 వేల కోట్లలో బకాయిలను పెండింగ్ పెట్టి 40 లక్షల మంది విద్యార్థినీ విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్న ఈ ప్రభుత్వానికి రోజులు పడ్డాయని ఫీజుల కోసం ఎదురుచూస్తున్న విద్యార్థుల కన్నీళ్లకు, పాలకుల పతనానికి ఎంతో సమయం లేదని సంతకాల సంతకాల సేకరణ తో పాటు 8239523455 నెంబర్ కు విద్యార్థినీ విద్యార్థులతో మిస్డ్ కాల్ తో సపోర్ట్ చేయాలని విద్యార్థులను కోరారు. ప్రభుత్వం ఫీజులు చెల్లించకపోవడంతో కళాశాలల యాజమాన్యాలు విద్యార్థుల సర్టిఫికెట్లు ఆపేస్తున్నాయి. దీంతో ఉద్యోగాలు రాక, పైచదువులకు వెళ్లలేక యువత పడుతున్న క్షోభ ఈ ప్రభుత్వానికి ఎందుకు పట్టడం లేదు? మీ నిర్లక్ష్యం వల్ల ఎంతమంది భవిష్యత్తు అంధకారంలో మగ్గిపోవాలో సమాధానం చెప్పాలని ప్రశ్నించారు. బీజేపీ లడాయి – ఆగని పోరాటమని ఫీజు బకాయిల గురించిఈ ప్రభుత్వానికి ఆఖరి హెచ్చరిక వెంటనే పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ మరియు స్కాలర్‌షిప్ బకాయిలను ప్రతి పైసాతో సహా విడుదల చేయాలి. లేనిపక్షంలో, బీజేపీ శ్రేణులు లక్షలాది మంది విద్యార్థులతో కలిసి ప్రభుత్వ కార్యాలయాలను స్తంభింప చేస్తామని,. యువత ఆగ్రహ జ్వాలల్లో ఈ ప్రభుత్వ అహంకారం మాడిమసైపోవడం ఖాయం పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో ధార్మిక సెల్ జిల్లా కన్వీన సత్యనారాయణ మండల ప్రధాన కార్యదర్శి మల్లేష్ యాదవ్ నాయకులు పర్ష గౌడ్ సర్వోత్తమ్ నాగరాజుగౌడ్ నర్సింలు దేవేందర్ నాయక్ రమేష్ దేవేందర్ యాదవ్ సురేందర్ నాయకులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ సిబ్బందికి రెయిన్ కోట్లు అందజేసిన సర్పంచ్ మామిడి రాజు



**ఇల్లంతకుంట ఆగస్టు 6(ప్రజా జ్యోతి)** రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ లో విధులు నిర్వహిస్తున్న పారిశుధ్య కార్మికులు, గ్రామపంచాయతీ సిబ్బంది రక్షణ కోసం సర్పంచ్ మామిడి రాజు గురువారం రోజు రెయిన్‌కోట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ వర్షాలు కురుస్తున్న సమయంలోనూ గ్రామంలో పారిశుధ్య నిర్వహణ, ప్రజలకు అవసరమైన సేవలను అందించడంలో కార్మికులు నిరంతరం విధులు నిర్వహిస్తున్నారని తెలిపారు. వారి ఆరోగ్యం, భద్రతను దృష్టిలో ఉంచుకుని రెయిన్‌కోట్లు అందజేసినట్లు పేర్కొన్నారు. గ్రామ పరిశుభ్రత, ప్రజలకు మెరుగైన సేవలు అందించడంలో కార్మికుల పాత్ర ఎంతో కీలకమని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్, ఒగ్గు రమేష్, రాములు, సలీం, గ్రామపంచాయతీ సిబ్బంది, పాల్గొన్నారు.

## టిఆర్ఎస్ సంకల్ప సభకు భారీగా తరలి వెళ్లిన నాయకులు...

### – సిరిసిల్ల నియోజకవర్గ ఇంచార్జి మజీద్...



**సిరిసిల్ల టౌన్ ఆగస్టు 06 ప్రజాజ్యోతి న్యూస్:** రాజన్న సిరిసిల్ల జిల్లాలోని పలు మండలాల నుండి గురువారం టిఆర్ఎస్ పార్టీ అధినేత కవితక్క చేపట్టనున్న సామాజిక న్యాయ తెలంగాణ సంకల్ప సభకు సిరిసిల్ల నియోజకవర్గం ఇంచార్జ్ మజీద్ ఆధ్వర్యంలో 200 మంది వాహనాలలో తరలి వెళ్లారు. ఈ సందర్భంగా మజీద్ మాట్లాడుతూ సరూర్‌నగర్ ఇండోర్ స్టేడియంలో జరగబోయే సామాజిక న్యాయ తెలంగాణ సంకల్ప సభ తెలంగాణ భవిష్యత్తు దిశను మార్చే ఒక మహా యజ్ఞం అన్నారు. కవితక్క స్థాపించిన తెలంగాణ రక్షణ సేనలో సామాజిక న్యాయానికి అత్యున్నత ప్రాధాన్యత కల్పిస్తూ, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, మహిళలు, యువతకు రాజకీయ రంగంతో పాటు అన్ని రంగాలలో బాధ్యతల్లో సముచిత స్థానం కల్పించడం ద్వారా సామాజిక న్యాయ సాధనకు బలమైన పునాది వేయడానికి కవితక్క సంకల్పం పెట్టుకున్నారన్నారు. రాష్ట్ర ప్రజలు కష్టపడి విద్య, వైద్యానికి పెడుతూ ఆర్థికంగా, మానసికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నందున పాంచ జన్యం ప్రవేశపెట్టి ఉచిత విద్య, వైద్యం, ఉపాధి ఉద్యోగాలు, రైతే రాజు, సామాజిక న్యాయం అనే పథకాలతో ప్రజలు సుఖ సంతోషాలతో జీవించడానికి కవితక్క కంకణం పెట్టుకోవడం జరిగిందన్నారు. సామాజిక న్యాయ తెలంగాణ సంకల్ప సభలో బీసీల హక్కులు, వారి రాజకీయ సాధికారత, భవిష్యత్ కార్యాచరణపై కవితక్క కీలక సందేశాన్ని ఇవ్వడం జరిగిందన్నారు. రాష్ట్రంలోని ప్రజలు ముఖ్యంగా మహిళలు, యువత కవితక్క ముఖ్యమంత్రి కావాలని కోరుకోవడం జరుగుతుందన్నారు. టిఆర్ఎస్ సీనియర్ నాయకులు కుసుమ విష్ణు, మార్వాడి దేవరాజు, జావీద్, బైరి రాజేష్, కొర్రి రమేష్, అశోక్, తోట కనకయ్య, మండేపల్లి రవి, బండి శ్రీహరి, రేణుక, మంగవ్వ, లాస్య, భూపతి, మోహన్, హాజీ బాబా, రఫిక్ లతోపాటు 200 మంది తరలి వెళ్లారు.



## పల్లిమక్త గ్రామపంచాయతీలో జయశంకర్ సార్ జయంతి వేడుకలు



**కోనరావుపేట, ఆగస్టు.6(ప్రజాజ్యోతి)** తెలంగాణ సిద్ధాంతకర్త ఆచార్య జయశంకర్,సార్ జయంతి వేడుకలు కోనరావుపేట మండలం పల్లిమక్త గ్రామపంచాయతీ కార్యాలయంలో ఘనంగా నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి హాజరైన సర్పంచ్ జిన్న అనుష అనిల్ కుమార్, జయశంకర్ సార్, చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధన సమయంలో ఉద్యమ స్ఫూర్తిని సమాజంలోని అన్ని వర్గాలకు చేరవేస్తూ తెలంగాణ ఆకాంక్షను ప్రజల్లో చైతన్యంగా తీసుకురావడానికి ఆయన కీలకపాత్ర పోషించారాని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రజిత, ఉప సర్పంచ్ శ్రీనివాస్ వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## తల్లిపాలు బిడ్డకు ఎంతో శ్రేయస్కారం.సర్పంచ్.పురుషోత్తం భాగ్య.



కాల్వ శ్రీరాంపూర్ ఆగస్టు 6 (ప్రజా జ్యోతి) కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని. కిష్టంపేట గ్రామంలో గల అంగన్వాడి టు కేంద్రంలో .అంగన్వాడీ టీచర్ గీత దేవేంద్ర ఆధ్వర్యంలో గురువారం రోజున తల్లిపాల వారోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. తల్లిపాల వల్ల కలుగు లాభాలను గర్భిణీ స్త్రీలు బాలింతలకు వివరించారు . ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు శైలజ. ఆశా వర్కర్స్ స్వప్న. తదితరులు పాల్గొన్నారు.

## సోలార్ విద్యుత్ ప్లాంట్ పనులు త్వరితగతంగా పూర్తి చేయాలి

### – జిల్లా జిల్లా కలెక్టర్ శ్రీ కోయ శ్రీ హర్ష



కాల్వశ్రీరాంపూర్ శ్రీరాంపూర్. ఆగస్టు 6 (ప్రజాజ్యోతి) కాల్వశ్రీరాంపూర్ మండల కేంద్రంలోని. పాండవుల గుట్టపై పిఎం కుసుం పథకం కింద నూతనంగా నిర్మిస్తున్న 1 మెగా వాట్ల విద్యుత్ ప్లాంటేషన్ ను.జిల్లా కలెక్టర్ కో య శ్రీహర్ష.గురువారం రోజున పరిశీలించారు. మిగతా పనులు వెంటనే పూర్తిచేసి ఈ నెలలో ప్రారంభించే విధంగా చూడాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. నాణ్యత లోపించకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దారు రాపల్లి రాముడు. సింగిల్ విండో చైర్మన్ చదువు రాంచంద్రారెడ్డి. ఎంపీడీవో ఆర్ సురేందర్.తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ బస్సు సర్వీసులపై క్రెడిట్ రాజకీయాలు చేస్తున్న సర్పంచ్ -- కాంగ్రెస్ ఆరోపణ





ముస్తాబాద్, ఆగస్టు 6: (ప్రజా జ్యోతి): ముస్తాబాద్ గ్రామ సర్పంచ్ మట్ట వెంకటేశ్వర్ రెడ్డి ఆర్టీసీ బస్సు సర్వీసుల పునరుద్ధరణ విషయంలో ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని కాంగ్రెస్ నాయకులు ఆరోపించారు. వారు మాట్లాడుతూ, కరోనా సమయంలో నిలిచిపోయిన పోతుగల్--హైదరా బాద్, సిరిసిల్ల--సేవాలాల్ తండా--పోతుగల్--ముస్తా_బాద్ బస్సు సర్వీసులను తిరిగి ప్రారంభించాలని 2026 ఏప్రిల్ 21న హైదరాబాద్‌లో రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌ను కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ పెద్ది గారి శ్రీనివాస్, భాను, గురుబాబు, కాంగ్రెస్ ఎన్ఆర్ఐ జిల్లా అధ్యక్షుడు తోట ధర్మేందర్ కలిసి వినతిపత్రం అందజేశారని తెలిపారు. మంత్రి వెంటనే స్పందించి ఆర్టీసీ అధికారులకు ఆదేశాలు ఇవ్వడంతో బస్సు సర్వీసులు ప్రారంభమయ్యాయని పేర్కొన్నారు. అనంతరం ఆర్టీసీలో బస్సుల కొరత కారణంగా సిరిసిల్ల వైపు సర్వీస్ కొద్దిరోజులు తాత్కాలికంగా నిలిచిపోయినా, గత మూడు రోజులుగా తిరిగి యథావిధిగా నడుస్తోందని వివరించారు. అయితే, కాంగ్రెస్ నాయకుల కృషి, రాష్ట్ర ప్రభుత్వం మరియు రవాణా శాఖ మంత్రి చొరవతో పునరుద్ధరించిన ఈ బస్సు సర్వీసును తానే తీసుకొచ్చినట్లుగా ప్రచారం చేసుకుంటూ సర్పంచ్ మట్ట వెంకటేశ్వర్ రెడ్డి కొబ్బరికాయ కొట్టి ప్రారంభించడం ప్రజలను తప్పుదోవ పట్టించే చర్య అని విమర్శించారు. ప్రజా సమస్యల పరిష్కారానికి నిజంగా కృషి చేసిన వారిని పక్కనబెట్టి, ఇతరుల కృషికి క్రెడిట్ తీసుకోవడం సరికాదని పేర్కొన్నారు. ఇలాంటి ప్రచార రాజకీయాలను ముస్తాబాద్ మండల ప్రజలు గమనించాలని, వాస్తవాలను గుర్తించాలని కాంగ్రెస్ నాయకులు కోరారు.

## తెలంగాణజాతిపిత, జయశంకర్, జయంతి, నివాళులుఅర్పించిన, అంజమ్మ, ఐసిడి ఎస్ సూపర్వైజర్

ంవేములవాడ,ఆగస్టు,6:ప్రజాజ్యోతి. తెలంగాణ సిద్ధాంతకర్త, స్వరాష్ట్ర భావజాల వ్యాప్తి కోసం జీవితాన్ని అర్పించిన ఉద్యమ స్ఫూర్తి ప్రదాత ఆచార్య కొత్తపల్లి జయశంకర్ సార్ 92వ, జయంతి సందర్భంగా ప్రాథమిక పాఠశాల న్యూ అర్బన్ కాలనీ వేములవాడలో జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన ఐ సి డి ఎస్ సూపర్వైజర్ అంజమ్మ మాట్లాడుతూ,"తెలంగాణ ఉద్యమ నేతగా, రాష్ట్ర ఏర్పాటులో కీలక పాత్ర పోషించి, నీళ్లు, నిధులు, నియామకాలలో తెలంగాణ నష్టపోయిందంటూ పలు సమావేశాలలో తన గొంతుక వినిపించిన తెలంగాణ ఉద్యమ మాస్టారు ఆచార్య కొత్తపల్లి జయశంకర్ సార్ 1934 ఆగస్టు 6న ఉమ్మడి వరంగల్ జిల్లాలోని ఆత్మకూరు మండలం, అక్కంపేట గ్రామంలో మహాలక్ష్మి ,లక్ష్మీ కాంతారావు దంపతులకు జయశంకర్ జన్మించారని, తెలుగు, ఉర్దూ, ఆంగ్లం, హిందీ భాషలలో మంచి ప్రావీణ్యం గల వీరు తెలంగాణ ఉద్యమానికి తన జీవితాన్ని అంకితం చేసిన ఆజన్మ బ్రహ్మచారిగా జీవించారని, బెనారస్ యూనివర్సిటీ నుంచి ఆర్థిక శాస్త్రంలో పట్టా తీసుకుని, ఉస్మానియా విశ్వవిద్యాలయంలో పీహెచ్డీ పూర్తి చేశారని, 1975 నుంచి 1979 వరకు సికేఎం కాలేజీ ప్రిన్సిపల్ గా పనిచేశారని, 1979 నుంచి 91 వరకు కాకతీయ విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ గా 1991 నుంచి 1994 వరకు అదే విశ్వవిద్యాలయంలో ఉప కులపతిగా సేవలందించారని, ఆజన్మ బ్రహ్మచారిగా ఉంటూ ఏనాడు పదవులు ,వ్యక్తిగత ప్రయోజనాలు ఆశించలేదని, తెలంగాణ సమాజం పడుతున్న కష్టమే తన కష్టంగా భావించి చివరి శ్వాస వరకు ఉద్యమ రథాన్ని నడిపారని, ప్రాంతీయ అసమానతలు, నదీ జలాల పంపిణీలోని తేడాలపై శాస్త్రీయంగా అధ్యయనం చేసి ప్రజలకు



వివరించారని, రాష్ట్రాన్ని చూడకుండానే క్యాన్సర్ తో బాధపడుతూ 2011 జూన్ 21న కన్నుమూశారని, తెలంగాణ ప్రభుత్వం జయశంకర్ సార్ సేవలను గుర్తించి ఆయన పేరు మీదుగా అగ్రికల్చరల్ యూనివర్సిటీ, జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఏర్పాటు చేసిందని, విద్యారంగంలో ప్రతి ఏటా జూన్ లో జరిగే బడి పండుగకు 'జయశంకర్ బడిబాట' అనే నామకరణం చేశారని, కొత్తపల్లి జయశంకర్ సార్ జీవితం.. ఒక వ్యక్తి ఎంతటి మార్పుకు కారణం కావచ్చో నిరూపించిన మహోన్నత ఉదాహరణ అని, తెలంగాణ చరిత్రలో ఆయన స్థానం శాశ్వతమని, ఆగస్టు 6న ఆయన జయంతిని జరుపుకోవడం అంటే ఒక మహనీయుడిని స్మరించుకోవడం మాత్రమే కాదని, ఆయన ఆశయాలను, ఆలోచనలను, ప్రజాసేవా దృక్పథాన్ని తదుపరి తరాలకు అందించడం కూడా" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు వికుర్తి లక్ష్మీనారాయణ, ఉపాధ్యాయులు దుర్శేటి లక్ష్మీనారాయణ, దాసరి సుజాత, అంగన్వాడి ఉపాధ్యాయురాలు లిక్కిడి మంజుల, పులి శారద మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## జనసేన ఆత్మీయ సభ ను విజయవంతం చేయండి

### – ఉమ్మడి కరీంనగర్ జిల్లా నాయకులు కందుల రాజిరెడ్డి

కరీంనగర్ టౌన్ ఆగస్టు 6 (ప్రజాజ్యోతి ) ఈనెల 9వ తేదీన కరీంనగర్ వేదికగా జనసేన ఆత్మీయ సమావేశాన్ని విజయవంతం చేయాలని కందుల రాజిరెడ్డి పిలుపునిచ్చారు భగత్ నగర్ లోని శ్రీ కన్వెన్షన్ లొ నిర్వహించిన జనసేన పార్టీ నాయకుల సమావేశంలో కందుల రాజిరెడ్డి మాట్లాడుతూ ఈనెల 9వ తేదీన స్థానిక వాసర గార్డెన్ లో ఉమ్మడి కరీంనగర్ జిల్లా జనసేన ఆత్మీయ సమావేశం నిర్వహిస్తున్నట్లు దీనికి ముఖ్య అతిథులుగా జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి రామ్ తల్లూరి, తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ శంకర్ గౌడ్, రాష్ట్ర ప్రచార కార్యదర్శి ఆర్కే సాగర్ విచ్చేయనున్నారు అని మీడియా సమావేశంలో తెలియజేశారు ఈ కార్యక్రమం ఉదయం 8 గంటలకు చల్మెడ ఆనంద్ రావు ఆస్పత్రి ఎదురుగా నూతన జనసేన పార్టీ పార్లమెంటు స్థాయి కార్యాలయాన్ని ప్రారంభించి అనంతరం బైక్ ర్యాలీ ద్వారా కోర్టు చౌరస్తా లో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి అనంతరం మార్కెట్ రోడ్ లో ఉన్న అమరవీల స్థూపానికి నివాళులర్పించి కమాన్ మీదుగా వాసర గార్డెన్ కి బైక్ ర్యాలీతో చేరుకోనున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు విచ్చేసి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు అనంతరం జనసేన పార్టీలో చేరికల కార్యక్రమం ఉంటుంది పోలాస వాసు నాగరాజు ఖమ్మం శ్రీనివాస్ తిరుపతి తిరుపతి సాయి గణేష్ అర్జున్ స్వామి తోపాటు 50 మందిని కందుల రాజిరెడ్డి జనసేన పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారుకార్యక్రమంలో కరీంనగర్ నియోజకవర్గం నాయకులు కాసరాజువీర్ల శ్రీనివాసరావు మహాదేవ రాజకుమార్ పొన్నాల తిరుపతి వేణుగోపాల్ రెడ్డి జంగ మహేష్ రేగుల హరీష్ గాలిపెల్లి కుమార్ అన్వేష్ రెడ్డి కందగట్ల సరూప వేముల శిరీష, శకుంతల సుజాత, మరియు కరీంనగర్ డివిజన్లోని ముఖ్య నాయకులు మహిళలు జనసైనికులు పాల్గొన్నారు.



# దివ్యాంగ నిరుద్యోగ యువతీ, యువకులకు ప్రత్యేక జాబ్ మేళా..జిల్లా ఉపాధి కల్పనాధికారి ఎం.రాజశేఖర్



పెద్దపల్లి ప్రతినిధి,ఆగస్టు -06 ప్రజా జ్యోతి:పెద్దపల్లి జిల్లాలోని నిరుద్యోగ దివ్యాంగ యువతీ, యువకుల కోసం పెద్దపల్లి జిల్లా కలెక్టర్ ఆధ్వర్యం లో,యూత్ 4 జాబ్స్ ఫౌండేషన్ సహకారంతో ఆగస్టు 12న ప్రత్యేక ఉద్యోగ ఎంపిక శిబిరం (జాబ్ మేళా) నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి కల్పనాధికారి ఎం.రాజశేఖర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. చదువుకుని ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న దివ్యాంగ యువతకు ఉచిత నైపుణ్య శిక్షణతో పాటు ప్రముఖ కార్పొరేట్, ప్రైవేట్ సంస్థల్లో ఉద్యోగ అవకాశాలు కల్పించడం ఈ శిబిరం ముఖ్య ఉద్దేశమని ఆయన పేర్కొన్నారు. రిటైల్, ఐటీ/ఐటీఈఎస ్, హాస్పిటాలిటీ, బ్యాంకింగ్, తయారీ (మ్యానుఫ్యాక్చరింగ్, ఈ-కామర్స్ రంగాల్లో ఉద్యో గాల అందుబాటులో ఉన్నాయని, రిటైల్ అసోసియేట్, సేల్స్ అసోసియేట్, క్యాషియర్, కస్టమర్ సర్వీస్ ఎగ్జిక్యూటివ్, స్టోర్ ఎగ్జిక్యూటివ్ / స్టోర్ సూపర్వైజర్, ఇన్వెంటరీ అసోసియేట్, డేటా ఎంట్రీ ఆపరేటర్, కస్టమర్ సపోర్ట్ ఎగ్జిక్యూటివ్, టెక్నికల్ సపోర్ట్ ఎగ్జిక్యూటివ్, బిపిఓ/ప్రాసె-స్ అసోసియేట్, హెల్ప్ డెస్క్ ఎగ్జిక్యూటివ్, ఫ్రంట్ ఆఫీస్ ఎగ్జిక్యూటివ్, గెస్ట్ రిలేషన్స్ ఎగ్జిక్యూటివ్, హౌస్ కీపింగ్ అసోసియేట్, ఫుడ్ ఒ బేవరేజ్ సర్వీస్ అసోసియేట్, బ్యాంకింగ్ కస్టమర్ సర్వీస్ ఆఫీసర్, రిలేషన్‌షిప్ ఎగ్జిక్యూటివ్, బ్యాక్ ఆఫీస్ ఎగ్జిక్యూటివ్, ప్రొడక్షన్ అసోసియేట్, మెషిన్ ఆపరేటర్, క్వాలిటీ ఇన్‌స్పెక్టర్, ప్యాకింగ్ అసోసియేట్, వేర్‌హౌస్ అసోసియేట్, పికర్ ఒ ప్యాకర్, డెలివరీ అసోసియేట్, ఇన్వెంటరీ ఎగ్జిక్యూటివ్, లాజిస్టిక్స్ కోఆర్డినేటర్, ఆర్డర్ ప్రాసెసింగ్ ఎగ్జిక్యూటివ్ తదితర ఉద్యోగ హోదాలు అందుబాటులో ఉన్నాయని జిల్లా ఉపాధి కల్పనాధికారి సూచించారు. అభ్యర్థుల వయస్సు 18 నుండి 40 సంవత్సరాల మధ్య ఉండాలని, 10వ తరగతి, ఇంటర్మీడియట్, ఐటీఐ, డిప్లొమా, డిగ్రీ పూర్తి చేసి ఉండాలని, శారీరక వైకల్యం, వినికిడి లోపం, స్వల్ప చూపు లోపం ఉన్న దివ్యాంగులు అభ్యర్థులు అర్హులని,ఉద్యోగ ప్రదేశం హైదరాబాద్ లో ఉంటుందని, ఇంటర్వ్యూకి హాజరయ్యే అభ్యర్థులు బయోడేటా (రెజ్యూమ్), సదరం (ూౌాణూా=జువీ) సర్టిఫికేట్, ఆధార్ కార్డు, పాన్ కార్డు,విద్యార్హత ధృవీకరణ పత్రాలు, రెండు పాస్‌పోర్ట్ సైజు ఫోటోలు తీసుకుని ఆగస్టు 12వ తేదిన బుధవారం రోజున ఉదయం 10:00 గంటల నుండి సాయంత్రం 4:00 గంటల వరకు సమీకృత జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో హాజరుకావాలని, మరిన్ని వివరాలకు 8985336947 , 8121262441, 9281408587 , 7330637711 ఫోన్ నెంబర్లను సంప్రదించాలని జిల్లా ఉపాధి కల్పనాధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# ప్రతి గడపకు సంక్షేమం -- ప్రతి ఇంటికి అభివృద్ధి ఫలాలు అందించడమే ప్రజాపాలన లక్ష్యం: వొడితల ప్రణవ్

**ఇల్లందకుంట మండలంలోని పలు గ్రామాల్లో రూ.8 లక్షల విలువైన 24 సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ**

**ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల పరిశీలన -- గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ ఇంచార్జి**



ఇల్లందకుంట, ఆగస్టు 6 (ప్రజాజ్యోతి):ప్రతి గడపకు సంక్షేమాన్ని, ప్రతి ఇంటికి అభివృద్ధి ఫలాలను చేరవేయడమే ప్రజాపాలన లక్ష్యమని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ప్రజల సంక్షేమమే ధ్యేయంగా అనేక పథకాలను అమలు చేస్తూ, వాటి ప్రయోజనాలు నేరుగా అర్హులైన లబ్ధిదారులకు అందేలా చర్యలు తీసుకుంటోందని పేర్కొన్నారు. గురువారం ఇల్లందకుంట మండలం లోని చిన్న కోమటిపల్లి, టేకుర్తి, బూజునూరు, రాచపల్లి, మల్లన్నపల్లి, శ్రీరాములపల్లి, కనగర్తి, లక్ష్మాజిపల్లి, మల్యాల, వాగోడు-రామన్నపల్లి తదితర గ్రామాల్లో పర్యటించిన ఆయన, దాదాపు రూ. 8 లక్షల విలువైన 24 సీఎంఆర్ఎఫ్ చెక్కులను నేరుగా లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి అందజేశారు. ఈ సందర్భంగా ప్రణవ్ మాట్లాడుతూ, గ్రామాలు మరియు పట్టణాల్లో పర్యటించే సమయంలో ప్రజలు తమ దృష్టికి తీసుకొస్తున్న సమస్యలను వెంటనే గుర్తించి సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కరించే ప్రయత్నం చేస్తున్నామని తెలిపారు. ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు మధ్యవర్తులు లేకుండా నేరుగా చేరేలా కృషి చేస్తున్నామని, పార్టీ నాయకులు, కార్యకర్తలు కూడా ప్రజాసేవనే లక్ష్యంగా పనిచేయాలని సూచించినట్లు చెప్పారు. ప్రజల సంక్షేమం, గ్రామాల అభివృద్ధి విషయంలో ఎలాంటి రాజీ ఉండదని స్పష్టం చేసిన ఆయన, శ్రీరాములపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారు గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొని కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పలు గ్రామాల్లో జరుగుతున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను పరిశీలించి, పనులను నాణ్యతతో, వేగంగా పూర్తి చేయాలని సంబంధితులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఇల్లందకుంట దేవాలయ మాజీ చైర్మన్ ఇంగిలే రామారావు, టేకుర్తి ఉపసర్పంచ్ కన్నూరి ప్రవీణ్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పెద్ది కుమార్, జిల్లా అధికార ప్రతినిధులు, డైరెక్టర్లు, వివిధ గ్రామాల సర్పంచులు, వార్డు సభ్యులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# ఎల్‌నినో ప్రభావానికి జంట సాళ్ల పద్ధతిలో పత్తి సాగు.. రైతులకు వ్యవసాయ శాఖ సూచనలు



**ఇల్లందకుంట, ఆగస్టు 6 (ప్రజాజ్యోతి):** ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు ఏర్పడే అవకాశాలు ఉన్న నేపథ్యంలో తక్కువ నీటితో అధిక దిగుబడి సాధించేందుకు రైతులు రిడ్జ్ అండ్ ఫరో (జంట సాళ్ల) పద్ధతిలో పత్తి సాగు చేపట్టాలని వ్యవసాయ శాఖ అధికారులు సూచించారు. ఇల్లందకుంట మండలంలోని శ్రీరాములపల్లె గ్రామానికి చెందిన రైతు బోగ సూర్యప్రకాశ్ ఈ విధానంలో పత్తి సాగు చేసి మంచి ఫలితాలు సాధిస్తున్నారని అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా సహాయ వ్యవసాయ సంచాలకులు సునీత పొలాన్ని పరిశీలించి రైతులకు శాస్త్రీయ సాగు విధానాలపై అవగాహన కల్పించారు. జంట సాళ్ల పద్ధతిలో ఒక వరుస విడిచి మరో వరుస ద్వారా నీరు అందించడం వల్ల నీటి వినియోగం గణనీయంగా తగ్గడంతో పాటు నేలలో తేమ ఎక్కువకాలం నిల్వ ఉంటుందని తెలిపారు. వేర్ల ఎదుగుదల మెరుగై మొక్కలు ఆరోగ్యంగా పెరగడం, ఎరువుల వినియోగ సామర్థ్యం పెరగడం, పురుగు, వ్యాధుల ప్రభావం కొంతవరకు తగ్గే అవకాశం ఉంటుందని వివరించారు. అలాగే పత్తి దిగుబడి, నాణ్యత మెరుగుపడటంతో పాటు వాతావరణ మార్పులకు అనుగుణంగా సాగు చేయడానికి ఈ పద్ధతి రైతులకు ఎంతో ఉపయోగకరమని పేర్కొన్నారు. మారుతున్న వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని రైతులు శాస్త్రీయ సాగు పద్ధతులను అనుసరించాలని, అవసరానికి అనుగుణంగా రిడ్జ్ అండ్ ఫరో విధానాన్ని అవలంబిస్తే మెరుగైన దిగుబడులు సాధించవచ్చని సహాయ వ్యవసాయ సంచాలకులు సునీత సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి సూర్యనారాయణ, వ్యవసాయ విస్తరణ అధికారులు రాకేష్, మమత, సంగీత, రవళితో పాటు పలువురు రైతులు పాల్గొన్నారు.

# ఎల్లారెడ్డిపేట ప్రభుత్వ పాఠశాలలో లో వ్యాస రచన చిత్రలేఖన పోటీలు

**ప్రొఫెసర్ జయశంకర్ జయంతి సందర్భంగా.....**



**ఎల్లారెడ్డిపేట ఆగస్ట్ 6 (ప్రజా జ్యోతి)** ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో జెడ్పీఎస్ఎస్ ఎల్లారెడ్డిపేట ప్రభుత్వ పాఠశాలలో ప్రొఫెసర్ జయశంకర్ జయంతి సందర్భంగా పాఠశాలలో వ్యాసరచన చిత్రలేఖనం పోటీలను పాఠశాల ఉపాధ్యాయులు బిక్కు నాయక్ అంజన్ రెడ్డి వారి ఆధ్వర్యంలో చిత్రలేఖన పోటీలు నిర్వహించారు ప్రొఫెసర్ జయశంకర్ ఆలోచన విధానము చరిత్ర తెలంగాణ ఉద్యమకారుడు ఆలోచన విధానం సంబంధించిన విధాన లక్ష్యాలతో ముందుకెల్లి న జయశంకర్ గారి జయంతి వ్యాసరచన పోటీలలో మొదటి బహుమతి పితివ్పాల్గొన్నా పి దివ్య, జ్యోతి , శృతి, లతికా, ఏం హరీష్ లకు ప్రథమ ద్వితీయ బహుమతులు అందజేశారు . ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మనోహరచారి ముఖ్యఅతిథిగా ఎంఈఓ గాలి పెల్లి కృష్ణహరి ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## అక్షరలలో అలరించిన బోనాల పండుగ



రామడుగు, ఆగస్టు 6 (ప్రజా జ్యోతి) తెలంగాణ సంస్కృతి సంప్రదాయానికి ప్రతీకైన బోనాల పండుగను గురువారం రామడుగు మండలంలోని గోపాల్ రావు పేట అక్షర హై స్కూల్ పాఠశాలలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తి శ్రద్ధలతో అలంకరించిన బోనాలతో హాజరయ్యారు. అబ్బాయిలు పోతరాజుల, పులి వేషాలతో ముత్యాలు చేస్తూ ఆకట్టుకున్నారు. అనంతరం పోచమ్మకు నైవేద్యం సమర్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి కరస్పాండెంట్ మినుకుల మునీందర్, డైరెక్టర్ రాధ మాట్లాడుతూ తెలంగాణ ఏర్పాటు అయ్యాక మన పండుగ సంప్రదాయాలకు ప్రభుత్వాలు ఎంతో ప్రాధాన్యతను ఇస్తుందని అందులో భాగంగానే బోనాలకు తెలంగాణ పెట్టింది పేరు అని అన్నారు. ఇట్టి బోనాల ఉత్సవాల్లో విద్యార్థుల వేషధారణలు,నృత్యాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమములో విద్యార్థులు, తల్లిదండ్రులు,ఉపాధ్యాయులు,పాల్గొన్నారు.

## జిల్లా పోలీస్ కార్యాలయంలో ఆచార్య ప్రొ. కొత్తపల్లి జయశంకర్ జయంతి వేడుకలు



రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి ఆగస్టు 6 (ప్రజా జ్యోతి) ప్రొఫెసర్ కొత్తపల్లి శంకర్ జయంతి సందర్భంగా గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఫోటోకు పూలమాలవేసి సత్కారం చేశారు తెలంగాణ రాష్ట్ర ఆకాంక్షను యావత్ ప్రపంచానికి చాటి చెప్పి ప్రత్యేక రాష్ట్ర సాధనకు జీవితాన్ని త్యాగం చేసిన గొప్ప మహనీయుడు ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ అని జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే అన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతి సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఆయన చిత్ర పటానికి అధికారులు,పోలీస్ సిబ్బందితో కలసి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ సిద్ధాంతకర్తగా తెలంగాణ ప్రజల ఆకాంక్ష కోసం తన జీవిత కాలం రాష్ట్ర సాధనకే త్యాగం చేసిన మహనీయుడని కొనియాడారు. ఆరు దశాబ్దాల పాటు తెలంగాణ రాష్ట్ర ఆవశ్యకతను ప్రపంచానికి చాటిచెప్పి ఉద్యమ స్ఫూర్తితో ప్రజలను చైతన్యం చేసిన గొప్ప వ్యక్తి అన్నారు. ఆయన జీవితం నేటి యువతకు ఆదర్శప్రాయం,స్ఫూర్తిదా యకమన్నారు .ఆయన స్ఫూర్తితో ప్రజలకు పోలీస్ శాఖ ద్వారా మరింత మెరుగైన సేవలందించి ప్రజల మన్ననలు పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్య క్ర మంలో డిఎస్పీ వెంకటేశ్వర్లు, సి.ఐ మొగిలి, ఆర్.ఐ లు సురేష్, రమేష్, ఏ. ఓ,ఎస్.ఐ లు, ఆర్.ఎస్.ఐ లు, కార్యాలయ సూపరింటెండెంట్ లు,జిల్లా పోలీస్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు..

# అధికారులు క్షేత్ర స్థాయిలో పనిచేసి ప్రజా సమస్యలకు సత్వర పరిష్కారం చూపాలి..

### – అభివృద్ధి రైతు సంక్షేమంపై దృష్టి సారించాలి --
### జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష





**ముత్తారం,ఆగస్టు 06 (ప్రజా జ్యోతి)** మండలంలో గురువారం ఎంపీడీవో కార్యాలయంలో ప్రత్యేక అధికారి ఎం రవీందర్ ఆధ్వర్యంలో ఎంపీడీవో ఐ.ప్రవీణ్ కుమార్ పర్యవేక్షణలో సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష హాజరై అన్ని శాఖ అధికారుల పనితీరుపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ జిల్లాలో రైతులకు అవసరమైన మేర యూరియా నిల్వలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. కోకో కోలా సంస్థ ఆధ్వర్యంలో 10 వేల మామిడి మొక్కలను రైతులకు ఉచితంగా పంపిణీ చేయడం జరిగిందని ఆసక్తి గల రైతులు వ్యవసాయ శాఖ అధికారులను సంప్రదించాలని సూచించారు. గ్రామ ప్రథమ పౌరులు,ప్రజాప్రతినిధులు స్థానిక పాఠశాలల్లో జరిగే పేరెంట్స్ మీటింగ్లకు హాజరై ఉపాధ్యాయుల మరియు విద్యార్థుల పనితీరును గుర్తించాలని అలాగే తరచు విద్యార్థులకు అందించే మధ్యాహ్నం భోజనం తనిఖీ చేయాలని అన్నారు. రైతులు మూస పద్ధతిలో ఒకే పంటను వేయడం కాకుండా ఆయిల్ ఫామ్,కూరగాయల పంటలు వేయాలని అన్నారు. గతంలో కన్నా ప్రస్తుతం ఆయిల్ ఫామ్ ధరలు రెట్టింపు అయ్యాయని,మంథనిలో హరే కృష్ణ ఫౌండేషన్ వారు ప్రతిరోజు 32 వేల మంది విద్యార్థులకు బ్రేక్ ఫాస్ట్ అందిస్తామన్నారని వారికి దగ్గరలోని రైతులు కూరగాయలు పండిస్తే సరైన ధరకు రైతుల వద్ద నుండి వారు కొనుగోలు చేస్తారని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులు క్షేత్రస్థాయిలో బాధ్యతాయుతంగా వారి విధులను నిర్వహించాలని, అభివృద్ధి పనులను గుర్తించి అంచనాలను సిద్ధం చేసి ప్రతిపాదనలను పంపాలని అన్నారు. అనంతరం వ్యవసాయ అధికారి అనూష మాట్లాడుతూ రైతులందరూ ఫార్మర్ రిజిస్ట్రీ నమోదు తప్పనిసరిగా పూర్తి చేసుకోవాలని,రసాయన ఎరువులను తగ్గించి సేంద్రియ ఎరువులను ఉపయోగించేలా రైతులు అలవరుచుకోవాలని అన్నారు. హార్టికల్చర్ శాఖ అధికారి ఆయిల్ పామ్ సాగు ద్వారా అధిక ఆదాయం పొందే అవకాశం ఉందని అన్నారు. ఐసీడీఎస్ సూపర్‌వైజర్ స్వప్న పోతారం గ్రామంలో నిర్మించిన అంగన్‌వాడీ భవనం నాణ్యతా లోపంతో నిర్మించడం వలన వినియోగంలోకి రాలేదని,ఖమ్మంపల్లి అంగన్‌వాడీ కేంద్రం వద్ద తాగునీటి సమస్య ఉందని దాన్ని వెంటనే పరిష్కరించాలని కోరారు. ఎంఈఓ హరిప్రసాద్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో ఈ విద్యా సంవత్సరంలో విద్యార్థుల నమోదు ఐదు శాతం పెరిగిందని అన్నారు. ప్రత్యేక అధికారి ఎం. రవీందర్ మాట్లాడుతూ ఎస్సీ,ఎస్టీ అభివృద్ధిపై అవగాహన కల్పించారు. కులాంతర వివాహాలకు ప్రభుత్వం రూ. 2.50 లక్షల ప్రోత్సాహాన్ని అందిస్తోందని, అలాగే అంబేద్కర్ ఓవర్సీస్ విద్యా పథకం ద్వారా ఉన్నత విద్య కోసం విదేశాలకు వెళ్లే వారికోసం ప్రభుత్వం పూర్తి ఖర్చులు భరించుతుందని తెలిపారు. ఈ సమావేశంలో తహసీల్దార్ మధుసూదన్ రెడ్డి,పాటు వివిధ శాఖల అధికారులు,మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు బియ్యని శివ కుమార్,పిఎసిఎస్ చైర్మన్ అల్లాడి యాదగిరిరావు,మండలంలోని ఆయా గ్రామాల సర్పంచులు అత్తె చంద్రమౌళి,చిలువేరి జ్యోతి లక్ష్మణ్,పెగడ తిరుమల కుమార్,రాపెల్లి రాజయ్య,చొప్పరి సంపత్,సుధాటి రవీందర్ రావు,పోతుపెద్ది కవిత కిషన్‌రెడ్డి,బొంతల అన్నపూర్ణ ఉపేందర్,గడ్డం రాజేశం,ఇండ్ల కృష్ణవేణి సదానందం,తాని ప్రభాకర్,రాజేశ్వరి,పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు

## గ్రేవ్, పోక్సో కేసుల్లో నాణ్యమైన దర్యాప్తుతో నిందితులకు శిక్షలు పడేలా చర్యలు తీసుకోవాలి.

-వేములవాడకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పటిష్ట భద్రత, ట్రాఫిక్ నిర్వహణ చేపట్టాలి.
-వేములవాడ సబ్ డివిజన్ కార్యాలయాన్ని సందర్శించిన రాజన్న జోన్-3 డీఐజీ సన్‌ప్రీత్ సింగ్, ఐపీఎస్.




**వేములవాడ,ఆగస్టు,6:ప్రజాజ్యోతి.** గురువారం వేములవాడ సబ్ డివిజనల్ పోలీస్ కార్యాలయాన్ని రాజన్న జోన్-3 డీఐజీ సన్‌ప్రీత్ సింగ్ సందర్శించారు. ఈ సందర్భంగా డీఎస్పీ కార్యాలయానికి సంబంధించిన ఇన్ఫర్మేషన్ బుక్, క్రైమ్ రికార్డులు, వివిధ రిజిస్టర్లను పరిశీలించారు. సబ్ డివిజన్ పరిధిలో నమోదైన గ్రేవ్ కేసులు, దర్యాప్తులో ఉన్న కేసుల సీడీ ఫైళ్లు, పెండింగ్ మరియు ట్రయల్‌లో ఉన్న కేసుల పురోగతిని సమీక్షించారు. ముఖ్యంగా పోక్సో కేసుల్లో నాణ్యమైన (క్వాలిటీ) దర్యాప్తు నిర్వహించి నిందితులకు శిక్షలు పడేలా పటిష్టమైన సాక్ష్యాధారాలు సేకరించాలని సూచించారు. ప్రతి కేసులో ఏస్.ఓ.పి,ప్రకారం దర్యాప్తు చేపట్టాలని అధికారులను ఆదేశించాం ు.కార్యాలయంలో 5ఎస్ అమలును పరిశీలించిన డీఐజీ గారు ఫైళ్లను క్రమబద్ధంగా నిర్వహిస్తూ 5ఎస్ విధానాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు. సబ్ డివిజన్ పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్లలో శాంతిభద్రతల పరిరక్షణకు సీఐలు, ఎస్ఐలు నిరంతరం చర్యలు చేపట్టాలని, పోలీస్ స్టేషన్లను తరచుగా తనిఖీ చేస్తూ సిబ్బంది పనితీరును ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని ఆదేశించార ు. దక్షిణ కాశిగా ప్రసిద్ధి చెందిన వేములవాడకు దేశం నలుమూలల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు వస్తారని వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా సమగ్ర భద్రతా ఏర్పాట్లు చేయాలని సూచించారు. భక్తుల రాకపోకలు సాఫీగా సాగేందుకు ట్రాఫిక్ నియంత్రణపై ప్రత్యేక దృష్టిసారించడంతో పాటు ఆలయ పరిసర ప్రాంతాల్లో గస్తీని మరింత బలోపేతం చేయాలని ఆదేశించారు .భీమేశ్వర స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన డీఐజీ. అనంతరం ప్రముఖపుణ్యక్షేత్రమైన శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో డీఐజీ సన్‌ప్రీత్ సింగ్ ప్రత్యేక పూజలు నిర్వ హించారు. ఆలయానికి చేరు కున్న డీఐజీకి ఆలయ పూజా రులు ఘన స్వాగతం పలికా రు. ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలను అంద జేశారు. డి.ఐ.జి వెంట ఎస్పీ మహేష్ బి. గితే ,డిఎస్పీ. శ్రీనివాసులు, సి.ఐ లు, ఎస్.ఐ లు ఉన్నారు.

# తల్లిపాలే శిశువుకు తొలి రక్షణ -- సర్పంచ్ శెనేల్లి రవి

- నాయకంపల్లి తండాలో ఘనంగా తల్లిపాల వారోత్సవాలు



**ధర్మారం,ఆగస్టు6(ప్రజా జ్యోతి):** ధర్మారం మండలంలోని నాయకంపల్లి తండా గ్రామంలో అంగన్‌వాడీ టీచర్ ఎదుల్ల దేవేంద్ర ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ శెనేల్లి రవి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, పుట్టిన శిశువుకు తల్లిపాలు అత్యంత శ్రేష్ఠమైన ఆహారమని, మొదటి ఆరు నెలల పాటు తల్లిపాలు మాత్రమే ఇవ్వడం వల్ల శిశువుకు సంపూర్ణ పోషకాహారం అందడంతో పాటు రోగనిరోధక శక్తి పెరుగుతుందని తెలిపారు. ప్రతి తల్లి తల్లిపాల ప్రాముఖ్యతను తెలుసుకుని శిశువుల ఆరోగ్య పరిరక్షణకు కృషి చేయాలని సూచించారు. అంగన్‌వాడీ టీచర్ ఎదుల్ల దేవేంద్ర మాట్లాడుతూ, తల్లిపాల వారోత్సవాల ఉద్దేశం తల్లుల్లో అవగాహన పెంచడమేనని తెలిపారు. కార్యక్రమంలో గర్భిణులు, బాలింతలకు తల్లిపాల ప్రాధాన్యత, శిశు సంరక్షణ, పోషకాహారంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ పద్మ, గర్భిణులు, బాలింతలు, గ్రామ మహిళలు పాల్గొన్నారు.

# కరీంనగర్ పోలీసుల కొరడా

- కమిషనరేట్ వ్యాప్తంగా నాకాబందీ
- మొత్తం 256 కేసులు.. రూ.78,930 జరిమానా
- 18 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు,18 వాహనాలు సీజ్



**కరీంనగర్ క్రైం, ఆగస్టు6, (ప్రజాజ్యోతి):** ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించే వాహనదారులపై కరీంనగర్ పోలీసులు కొరడా ఝుళిపించారు. కమిషనరేట్ పరిధిలోని టౌన్, రూరల్ డివిజన్లలో బుధవారం రాత్రి ముమ్మరంగా నాకాబందీ తనిఖీలు నిర్వహించారు. ప్రధాన కూడళ్లు, బస్‌స్టాండ్లు, రహదారులు, సరిహద్దు ప్రాంతాల్లో తనిఖీలు చేపట్టి నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చర్యలు తీసుకున్నారు. మొత్తం 256 ఇ-చలాన్ కేసులు నమోదు చేసి రూ.78,930 జరిమానా విధించారు. వీటిలో 251 ద్విచక్ర వాహనాలు, ఐదు నాలుగు చక్రాల వాహనాలు ఉన్నాయి. మద్యం సేవించి వాహనాలు నడిపిన 18 మందిపై డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేశారు. వీటిలో 17 బైక్‌లు, ఒక ఆటో ఉన్నాయి. సరైన పత్రాలు, నంబర్ ప్లేట్లు లేని 18 వాహనాలను సీజ్ చేశారు. నాలుగు ఈ-పెట్టీ కేసులు నమోదయ్యాయి. చొప్పదండి పీఎస్ పరిధిలో అత్యధికంగా 80 కేసులు నమోదు చేసి రూ.16,365 జరిమానా విధించారు. గీతాభవన్ జంక్షన్‌లో 34 కేసులు నమోదు చేసి రూ.8 వేల జరిమానా విధించడంతోపాటు నాలుగు డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు పెట్టారు. రామ్‌నగర్ సిగ్నల్ వద్ద 31 కేసులు నమోదు చేసి రూ.6,800 జరిమానా విధించారు. పత్రాలు లేని రెండు బైక్‌లను స్వాధీనం చేసుకున్నారు. మంచిర్యాల చౌరస్తాలో 27 కేసులు నమోదు చేసి రూ.9 వేల జరిమానా విధించారు. మద్యం సేవించి ఆటో నడిపిన వ్యక్తిపై కేసు పెట్టారు. బస్‌స్టాండ్ సర్కిల్‌లో పత్రాలు లేని 13 బైక్‌లను సీజ్ చేసి, ఒక డ్రంక్ అండ్ డ్రైవ్ కేసు నమోదు చేశారు. ఎన్‌టీఆర్ జంక్షన్, కేబుల్ బ్రిడ్జి, ఎన్జీవోస్ కాలనీ, నాకా చౌరస్తా, ఎస్‌ఆర్‌ఆర్ కళాశాల జంక్షన్, బీఆర్‌ఆర్ ఎల్ఎండీ, గంగధర, మల్లాపూర్, మాన కొండూర్, గన్నేరువరం తదితర ప్రాంతాల్లోనూ తనిఖీలు నిర్వహించారు.

**వాహనదారులు నిబంధనలు పాటించాలి...**

**- అడిషనల్ డీసీపీ వెంకటరమణ.**

వాహనదారులు నిబంధనలు పాటిస్తూ డ్రైవింగ్ లైసెన్స్, ఆర్‌సీ, ఇన్సూరెన్స్ తదితర ధ్రువపత్రాలను వెంట ఉంచుకోవాలి, ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి. మద్యం సేవించి వాహనాలు నడిపినా, నంబర్ ప్లేట్లు లేకుండా తిరిగినా, పత్రాలు లేకుండా వాహనాలు నడిపినా కఠిన చర్యలు తప్పవు, కమిషనరేట్ వ్యాప్తంగా నాకాబందీ తనిఖీలు నిరంతరం కొనసాగుతాయి.

# ఆయిల్ పామ్ సాగు లక్ష్యాన్ని చేరుకోవాలి

డ్రిప్ ఏర్పాటు, మొక్కల నాటే ప్రక్రియ వేగవంతంగా పూర్తి చేయాలి
రైతులకు విస్తృతంగా అవగాహన కల్పించాలి
జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్
ఆయిల్ పామ్ సాగు లక్ష్యంపై అధికారులతో
సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్



**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి ఆగస్టు -06(ప్రజాజ్యోతి)** జిల్లాలో నిర్దేశించిన ఆయిల్ పామ్ సాగు లక్ష్యాన్ని చేరుకోవాలని, డ్రిప్ సౌకర్యం కల్పించడం, మొక్కలు నాటే ప్రక్రియ వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు గురువారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో ఉద్యానవన, వ్యవసాయ శాఖ అధికారులు, ప్రి-యునిక్ కంపెనీ, డ్రిప్ కంపెనీల ప్రతినిధులతో ఆయిల్ పామ్ సాగు పురోగతి, లక్ష్యాన్ని చేరుకోవడంపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. 2026-27 ఆర్థిక సంవత్సరానికి జిల్లాకు ఆయిల్ పామ్ మొక్కలు నాటే ప్రక్రియ వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. లక్ష్య సాధనలో ప్రతి అధికారి బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, క్షేత్రస్థాయిలో తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆయిల్ పామ్ సాగు వల్ల రైతులకు కలిగే ఆర్థిక ప్రయోజనాలు, ప్రభుత్వ ప్రోత్సాహకాలు, సబ్సిడీలపై గ్రామస్థాయిలో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. రైతులకు అవసరమైన సాంకేతిక సహకారం సకాలంలో అందేలా ఉద్యాన, వ్యవసాయ శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. అదే విధంగా, డ్రిప్ ఏర్పాటు, మొక్కల సరఫరా ప్రక్రియల్లో జాప్యం లేకుండా సంబంధిత కంపెనీ ప్రతినిధులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. సమావేశంలో జిల్లా ఉద్యానవన అధికారి ఆర్ శరత్ బాబు, జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం, ఉద్యానవన శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## వేములవాడరూరల్,కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులను ప్రకటించిన, రూరల్ మండలకాంగ్రెస్ అధ్యక్షుడు, సోయినేని. కరుణాకర్



**వేములవాడ,ఆగస్టు,6: ప్రజాజ్యోతి.** తెలంగాణ పి.సి.సి, అధ్యక్షుడు బొమ్మ.మహేష్ కుమార్ గౌడ్, ప్రభుత్వవిప్,వేములవా డశాసనస భ్యుడు, ఆది.శ్రీనివాస్,డి.సి.సి, అధ్యక్షుడు, సింగితాం.శ్రీని వాస్ఆదేశాల మేర కువేము లవాడ రూ రల్ మండలం కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్య క్షుల జాబి తాను మండల అధ్యక్షుడు సో యినేని.కరుణాకర్,విడుదలచేశారు 1.అచ్చన పల్లి,దానే. వేణు,2 .బాలరాజు పల్లి,నాగుల,నరసయ్య ,3.వెంకటం పల్లి,పసునూరి .పరశురాములు,4.చెక్కపల్లి, ఎడపల్లి.నాగరాజు,5 .నూకలమర్రి ,పాలకుర్తి.పరశురాములు,6.వట్టెంలా,గుడ సె.శం కర్,7.ఎజుల్,నగర్ ,కొండవేని .తిరుపతి,8.మర్రిపల్లి,చి ంతలకోటి.రాజు, 9.నాగయ్యపల్లి,సల్ల. సురేష్,10.జయవరం, శెట్టిపల్లి.మహేష్,11. మల్లారం,ఎల్లాల. వెంకటరెడ్డి, 12.హనుమాజిపేట్,అవునూరి. కార్తీక్, 13.లింగంపల్లి,పుల్లూరి. మహేష్,14.బొల్లారం,సుద్దాల. కైలాసం,15.ఎదురు గట్ల,నరెడ్ల.భూమిరెడ్డి,16. నమిలిగుండుపల్లి,బోడపట్ల.వెంకటేశమ

## ఆపదలో అండగా నిలిచిన రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

### 7 లక్షల 50 వేల విలువగల ఎల్ఓసి మంజూరు చేసిన రాష్ట్ర ప్రభుత్వ విప్



**వేములవాడ,ఆగస్టు,6:ప్రజాజ్యోతి.** సిరిసిల్ల పట్టణ పరిధిలోని ముష్టిపల్లికి చెందిన జడల సునీల్ కుమార్ పార్కిన్సన్స్ వ్యాధి తో బాధపడుతుండగా అతనికి అత్యవసర చికిత్స అవసరమైన విషయం తెలుసుకున్న వెంటనే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తక్షణమే స్పందించారు. నిమ్స్ ఆసుపత్రి వైద్యులతో మాట్లాడి ప్రత్యేక చికిత్స అందేలా చర్యలు తీసుకోవడంతో పాటు ప్రభుత్వం నుండి 7,50,000 రూపాయల విలువ గల ఏల్.ఓ.సీ, ను వైద్య ఖర్చుల కోసం వెంటనే మంజూరు చేయించారు. ఈ సహాయం అందించడంతో బాధిత కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేస్తూ రాష్ట్రప్రభుత్వ విప్,వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

## ఇల్లందకుంటలో రేపు మండల స్థాయి సమావేశం




**ఇల్లందకుంట, ఆగస్టు 6(ప్రజాజ్యోతి):** ఇల్లందకుంట మండలంలోని సమస్త గ్రామ సర్పంచ్‌లు, మండల స్థాయి అధికారుల కోసం ఆగస్టు 7, 2026 (శుక్రవారం) మధ్యాహ్నం 2:00 గంటలకు ఇల్లందకుంట రైతు వేదికలో మండల స్థాయి సమావేశం నిర్వహించనున్నట్లు ఎం.పి.డి.ఓ టి. విజయ్ కుమార్ తెలిపారు. ఈ సమావేశం మండల స్పెషల్ ఆఫీసర్ జగన్మోహన్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించబడనుంది. మండల అభివృద్ధి, ప్రభుత్వ కార్యక్రమాల అమలు, గ్రామాల వారీగా చేపట్టాల్సిన చర్యలపై సమావేశంలో సమీక్ష నిర్వహించనున్నట్లు తెలిపారు. అందువల్ల మండలంలోని సమస్త గ్రామ సర్పంచ్‌లు, సంబంధిత మండల స్థాయి అధికారులు తప్పనిసరిగా సమయానికి హాజరై సమావేశాన్ని విజయవంతం చేయాలని ఎం.పి.డి.ఓ టి. విజయ్ కుమార్ కోరారు.

## బాల్యమిత్రుడి కోసం ముందుకొచ్చిన రైల్వే ఉద్యోగి

**– ఆర్థిక చేయూతతో మానవత్వానికి నిలువెత్తు నిదర్శనం**



**వీణవంక, ఆగస్టు 6 (ప్రజాజ్యోతి)** స్నేహం అంటే కష్టకాలంలో అండగా నిలవడమేనని మరోసారి నిరూపించాడు రైల్వే ఉద్యోగి తుమ్మల చంద్రశేఖర్. చిన్ననాటి బాల్యమిత్రుడు తీవ్ర అనారోగ్యంతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం తెలుసుకుని తన వంతు సహాయంగా నగదు అందజేసి మానవత్వాన్ని చాటుకున్నాడు .వీణవం క మండలం పోతిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన నేరెళ్ల శ్రీరామ్ కొంతకాలం క్రితం బ్రెయిన్ స్ట్రోక్‌కు గురయ్యాడు. చికిత్స కోసం కుటుంబ సభ్యులు ఇప్పటికే దాదాపు రూ. 12 లక్షలు ఖర్చు చేయగా, ఆర్థిక పరిస్థితి పూర్తిగా దెబ్బతింది. ప్రస్తుతం కూడా వైద్య ఖర్చులు భరించడం కుటుంబానికి భారంగా మారింది. ఈ విషయం తెలుసుకున్న జమ్మికుంట మండలం కొరపెల్లి గ్రామానికి చెందిన రైల్వే ఉద్యోగి తుమ్మల చంద్రశేఖర్ తన బాల్యమిత్రుడు నేరెళ్ల శ్రీరామ్ ఇంటికి వెళ్లి రూ. 5,000 నగదు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. స్నేహానికి విలువనిస్తూ కష్టకాలంలో తన వంతు బాధ్యతగా ఈ సహాయం చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా తుమ్మల చంద్రశేఖర్ మాట్లాడుతూ, "శ్రీరామ్ ఆరోగ్యం కోసం ఇప్పటికే కుటుంబ సభ్యులు లక్షల రూపాయలు ఖర్చు చేశారు. ప్రస్తుతం వారు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దాతలు, సేవాభావం కలిగిన వారు తమ వంతు సహాయం అందించి శ్రీరామ్ కుటుంబానికి అండగా నిలవాలని" కోరారు. తుమ్మల చంద్రశేఖర్ చేసిన ఈ మానవతా సహాయాన్ని గ్రామస్థులు, స్నేహితులు అభినందిస్తూ, కష్టాల్లో ఉన్న మిత్రుడిని ఆదుకోవడం నిజమైన స్నేహానికి నిదర్శనమని కొనియాడారు.

# ప్రజలకు చేరువయ్యే సమర్థవంతమైన పోలీసింగ్ అందించాలి

**–దొంగతనం కేసుల ఛేదన, కన్విక్షన్ రేటు పెంపుపై ప్రత్యేక దృష్టి సారించాలి**

**–సైబర్ నేరాల నివారణకు విస్తృత అవగాహన కార్యక్రమాలు చేపట్టాలి**

**–రాజన్న జోన్– 3 డిఐజి సన్‌ప్రీత్ సింగ్ ఐపీఎస్**

**–రాజన్న సిరిసిల్ల జిల్లా పోలీసుల పనితీరుకు అభినందన**



**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి ఆగస్టు 6 (ప్రజా జ్యోతి)** రాజన్న సిరిసిల్ల జిల్లా పర్యటనలో భాగంగా గురువారం జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయానికి విచ్చేసిన రాజన్న జోన్–3 డీఐజీ శ్రీ సన్‌ప్రీత్ సింగ్ ఐపీఎస్ గారికి జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే స్వాగతం పలికారు. అనంతరం గౌరవ వందనం స్వీకరించిన డీఐజీ కార్యాలయ పరిసరాలు, స్పెషల్ బ్రాంచ్, ఐటీ కోర్, డిస్ట్రిక్ట్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో (డీసీఆర్‌బీ) విభాగాలను పరిశీలించి, రికార్డుల నిర్వహణ, డిజిటల్ డేటా నిర్వహణ, సాంకేతిక వినియోగంపై ఆరా తీశారు. రాజన్నసిరిసిల్ల జిల్లా పోలీసుల పనితీరు పట్ల రాజన్న జోన్–3 డీఐజీ శ్రీ సన్‌ప్రీత్ సింగ్ ఐపీఎస్ సంతృప్తి వ్యక్తం చేశారు. ఈసందర్భంగా జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో జిల్లా పోలీస్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి జిల్లా పోలీసింగ్ వ్యవస్థ,శాంతిభద్రతల పరిరక్షణ, నేర నియంత్రణ చర్యలు, ప్రజా భద్రత, దర్యాప్తు ప్రమాణాలు, సాంకేతిక పరిజ్ఞాన వినియోగం, సైబర్ నేరాల నివారణ, పెండింగ్ కేసుల పురోగతి, కమ్యూనిటీ పోలీసింగ్, ప్రజలకు అందిస్తున్న పోలీసు సేవలపై సమగ్రంగా సమీక్షించారు. ముందుగా జిల్లా ఎస్పీ గారు డీఐజీ పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సమగ్రంగా జిల్లా భౌగోళిక స్వరూపం, జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణకు చేపడుతున్న చర్యలు, నేర నియంత్రణ, ట్రాఫిక్ నిర్వహణ, సైబర్ నేరాల నివారణ, రోడ్డు ప్రమాదాల నివారణకు తీసుకుంటున్న చర్యలు సంక్షేమ కార్యక్రమాలు తదితర అంశాలను వివరించారు. ఈసందర్భంగా డిఐజి మాట్లాడుతూ .ప్రజలకు మరింత చేరువయ్యే విధంగా పారదర్శక, జవాబుదారీతనం కలిగిన సమర్థవంతమైన పోలీసింగ్ అందించాలని, ప్రతి ఫిర్యాదుపై సత్వర స్పందనతో బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని డిఐజి అధికారులను ఆదేశించారు. నేరాల నియంత్రణలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా వినియోగిస్తూ, శాంతిభద్రతల పరిరక్షణలో మరింత అప్రమత్తంగా పనిచేయాలని సూచించారు. జిల్లాలో నమోదవుతున్న దొంగతనం కేసుల దర్యాప్తులో సాంకేతిక పరిజ్ఞానాన్ని మరింత సమర్థవంతంగా వినియోగించి కేసులను త్వరితగతిన ఛేదించాలని సూచించారు. నమోదైన కేసుల్లో నిందితులకు శిక్షలు పడే శాతాన్ని మరింత పెంచేలా పటిష్ఠమైన దర్యాప్తు, సాక్ష్యాధారాల సేకరణపై దృష్టి సారించాలని ఆదేశించారు. జిల్లాలో కన్విక్షన్ రేటు మెరుగ్గా ఉండటం అభినందనీయమని పేర్కొంటూ, అందుకు కృషి చేసిన జిల్లా పోలీసు యంత్రాంగాన్ని అభినందించారు. కోర్టు మానిటరింగ్ బృందం ప్రతి కేసును ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ, విచారణ సమయంలో సాక్షులు తప్పనిసరిగా కోర్టుకు హాజరయ్యేలా సమన్వయం చేసుకోవాలని సూచించారు. జిల్లాలో అధికంగా నమోదవుతున్న సైబర్ నేరాలను విశ్లేషించి, వాటిపై ప్రజలకు విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. అలాగే "నేను సైతం" కార్యక్రమంలో భాగంగా జిల్లాలో సీసీ కెమెరాల ఏర్పాటును విస్తృతంగా ప్రోత్సహించాలని, ప్రతి గ్రామంలో గ్రామ సర్పంచ్‌లు మరియు ప్రజాప్రతినిధులతో సమన్వయం చేసి కనీసం 5 నుంచి 8 సీసీ కెమెరాలు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు .వాహనాల తనిఖీల సమయంలో పెండింగ్ ట్రాఫిక్ చలాన్లపై వాహనదారులకు అవగాహన కల్పించి, వాటిని వెంటనే చెల్లించేలా ప్రోత్సహించాలని తెలిపారు. ప్రతి పోలీసు అధికారి తన పోలీస్ స్టేషన్ పరిధిలోని రౌడీషీటర్లు, హిస్టరీషీటర్ల పూర్తి వివరాలపై అవగాహన కలిగి ఉండాలని, పెట్రోలింగ్ సమయంలో రౌడీషీటర్లు, హిస్టరీషీటర్లు, అనుమానిత వ్యక్తులను తప్పనిసరిగా తనిఖీ చేస్తూ వారి ప్రస్తుత కార్యకలాపాలపై నిఘా ఉంచాలని ఆదేశించారు. అలాగే నమోదయ్యే ప్రతి కేసును సీసీటీఎన్ఎస్ లో నిర్దేశిత సమయంలోనే నమోదు చేసి అ–ప్లోడ్ చేయాలని సూచించారు. జిల్లాలో గంజాయి, మాదకద్రవ్యాల నిర్మూలనకు ఉక్కుపాదం మోపాలని, గంజాయి సేవించే వ్యక్తులపై నిరంతర నిఘా కొనసాగించడంతో పాటు వారికి అవగాహన కల్పించాలని తెలిపారు. అవసరమైతే వారిని డీ–అడిక్షన్ సెంటర్లకు తరలించి సన్మార్గంలో నడిపించే చర్యలు చేపట్టాలని సూచించారు. స్వచ్ఛందంగా గంజాయి వినియోగాన్ని మానేసి డీ–అడిక్షన్ సెంటర్‌లో చికిత్స పొందేందుకు ముందుకు వచ్చే వారిపై నమోదైన కేసుల ఉపసంహారణకు ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని డీఐజీ గారు ఆదేశించారు. అనంతరం జిల్లా పోలీస్ కార్యాలయ ప్రాంగణంలో పోలీసు అధికారులు, సిబ్బంది వినియోగార్థం నూతనంగా ఏర్పాటు చేసిన తాగునీటి వాటర్ ప్లాంట్‌ను డిఐజి సన్ ప్రీత్ సింగ్ ప్రారంభించారు ఈసమావేశంలో డిఎస్పీ లు శ్రీనివాసులు, వెంకటేశ్వర్లు, సి.ఐలు, ఆర్.ఐ లు, ఎస్.ఐ లు సిబ్బంది పాల్గొన్నారు.



## జేఎన్టీయూహెచ్ లో ఈవీ సాంకేతికతపై శిక్షణ




**కొడిమ్యాల, ఆగస్ట్ 06,(ప్రజాజ్యోతి):** మండలంలోని నాచుపల్లి జెఎన్టీయు ూహెచ్ యూనివర్సిటీ కళాశాల (స్వయంప్రతిపత్తి)లో ఈఈఈ విభాగం ఆధ్వర్యంలో మ్యాత్‌వర్క్స్ ఇండియా, ఆర్కాన్స్ ఇన్ ఇండియా సంస్థల సహకారంతో 'మ్యాట్‌ల్యాబ్––సిమ్యులింక్ ఆధారిత విద్యుత్ వాహన సాంకేతికత'పై రెండు రోజుల శిక్షణా శిబిరం గురువారం ప్రారంభమైంది. మూడో, నాలుగో సంవత్సరం బీటెక్ విద్యార్థులకు నిర్వహిస్తున్న ఈ కార్యక్రమాన్ని కళాశాల ప్రిన్సిపాల్ డా. జి. నరసింహ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవిష్యత్తులో విద్యుత్ వాహనాల రంగంలో అవకాశాలు విస్తృతంగా ఉన్నందున విద్యార్థులు ఇటువంటి శిక్షణలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం మ్యాత్‌వర్క్స్––ఆర్కాన్స్ ఇన్ సంస్థ అప్లికేషన్ ఇంజినీర్ పొన్నగంటి చందన మ్యాట్ ల్యాబ్, సిము లింక్ ఆధారంగా విద్యుత్ వాహనాల రూపకల్పన, నియంత్రణ వ్యవస్థలు, పవర్ ఎలక్ట్రానిక్స్ తదితర అంశాలపై ప్రాయోగిక శిక్షణ అందించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డా. కె. శ్రీనివాస్, ఈఈఈ విభాగాధిపతి సి. రాధాచరణ్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# కొనరావుపేట లో హర్ ఘర్ తిరంగా కార్యక్రమం



కొనరావుపేట, ఆగస్టు.6(ప్రజాజ్యోతి) కొనరావు పేట మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు మిర్యాల్ కార్ బాలాజీ, ఆధ్వర్యంలో హర్ ఘర్ తిరంగా కార్యక్రమ సన్నాహక సమావేశం ఏర్పరిచారు. ఈ కార్యక్రమానికి ఓబిసి మోర్చా రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు రేగుల సంతోష్ బాబు, ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా దేశ స్వాతంత్ర వజ్రోత్సవ వేడుకల్లో భాగంగా భారతీయ జనతా పార్టీ పిలుపుమేరకు హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని మండలంలోని ప్రతి గ్రామంలోనూ అత్యంత వైభవంగా నిర్వహించాలని సంతోష్ బాబు పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరూ తమ నివాసాలపై వ్యాపార సముదాయాలపై మువ్వన్నెల జెండాను ఆవిష్కరించి దేశభక్తిని చాటాలని కోరారు. మండలంలో ఇంటింటికి జాతీయ జెండాలను చేరవేసేలా నాయకులు కార్యకర్తలు బాధ్యత తీసుకోవాలని సూచించారు. అనంతరం మండల కార్యవర్గ సమావేశం ఏర్పాటు చేశారు ఈ సమావేశంలో మాట్లాడుతూ. బిజెపి పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ తమ బాధ్యతాయుతంగా పనిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ గొట్టె రామచంద్రం, ప్రధాన కార్యదర్శి బైరగోని సురేష్ గౌడ్, ఎక్కలదేవి జలంధర్, ఉపాధ్యక్షులు చింతల పరశురాములు, మహిళా మోర్చా అధ్యక్షురాలు తీగల జయశ్రీ, ఉప సర్పంచ్ లావణ్య రామ్ రెడ్డి, జింక వెంకటి, మోత్కు మోహన్, తిరుపతి ,బాలరాజు, జితేందర్ రెడ్డి ,నరసయ్య, మహేష్ ,సురేష్ రావు, రమేష్, సంజీవరెడ్డి, విజయ్, శ్రీనివాస్, అశోక్, కిషన్, భూమలింగం ,రాంరెడ్డి, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# అల్ఫోర్స్ టైనీటాట్స్‌లో ఘనంగా గ్రీన్ కార్నివల్



కరీంనగర్ టౌన్, ఆగస్టు 6 (ప్రజాజ్యోతి ) విద్యార్థుల్లో పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెంపొందించేందుకు స్థానిక వావిలాలపల్లి లోని అల్ఫోర్స్ టైనీటాట్స్ పాఠశాలలో గురువారం గ్రీన్ కార్నివల్‌ను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి. నరేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెట్లను కాపాడడం, కొత్త మొక్కలను నాటడం ప్రతి ఒక్కరి ప్రాథమిక విధిగా భావించాలని, పర్యావరణ పరిరక్షణ ద్వారానే కాలుష్యాన్ని అరికట్టవచ్చని అన్నారు. ప్రకృతిని ప్రేమించడం, పర్యావరణాన్ని సంరక్షించడం ప్రతి విద్యార్థి బాధ్యత అనే సందేశంతో గ్రీన్ కార్నివల్‌ను సృజనాత్మకంగా నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు. కార్యక్రమంలో విద్యార్థులు పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించే గ్రీన్ ఎగ్జిబిషన్, వ్యర్థ పదార్థాలతో ఉపయోగకర వస్తువుల తయారీ, మొక్కల ప్రదర్శన, హరిత పోస్టర్ల ప్రదర్శన, పర్యావరణ ప్రతిజ్ఞ తదితర కార్యక్రమాలు నిర్వహించారు. వివిధ అంశాలపై రూపొందించిన నమూనాలు, పోస్టర్లను డాక్టర్ నరేందర్ రెడ్డి ఆవిష్కరించి విద్యార్థులను అభినందించారు. ఆకుపచ్చ రంగు దుస్తుల్లో పాల్గొన్న విద్యార్థులు కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. పాఠశాల ప్రాంగణాన్ని ఆకుపచ్చ అలంకరణలతో సుందరంగా తీర్చిదిద్దడంతో హరిత వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## నగరపాలక సంస్థలో ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు.



కరీంనగర్ కార్పొరేషన్, ఆగస్టు 6 (ప్రజాజ్యోతి ):- తెలంగాణ సిద్ధాంతకర్త, ఆచార్య ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు కరీంనగర్ నగరపాలక సంస్థ కార్యాలయంలో ఘనంగా జరిగాయి. గురువారం డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్ రావు, పలువురు కార్పొరేటర్లు, అధికారులతో కలిసి జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర సాధనకు ఆయన చేసిన సేవలు, అందించిన మార్గనిర్దేశాలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్ రావు మాట్లాడూతూ... ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర కాంక్షను ప్రజల్లో రగిలించి... ఉద్యమానికి సైద్ధాంతిక భూమికను అందించడంలో జయశంకర్ సార్ పాత్ర చిరస్మరణీయమన్నారు. తన జీవితాన్ని తెలంగాణ సిద్ధాంతానికి.. ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటుకు అంకితం చేసిన గొప్ప మహానియులని కొనియాడారు. 1969 తెలంగాణ ఉద్యమంతో పాటు అంతకు ముందు నాన్ ముల్కీ ఉద్యమంలో.. సాంబార్ ఇడ్లీ గో బ్యాక్ ఉద్యమంలో ముఖ్య పాత్ర పోషించారని గుర్తు చేశారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అవశ్యకత పై పలు పుస్తకాలను రచించారని అన్నారు. ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు ఆవశ్యకతను అడుగడుగునా వివరించారని గుర్తుచేశారు. నేటి యువత జయశంకర్ సార్ నూ స్పూర్తిగా తీసుకొని ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ కార్పొరేటర్లు సాగాని కొమురయ్య, సరిల్ల రాజకుమారి ప్రసాద్, అదనపు కమీషనర్ ఆయాజ్, డిప్యూటీ కమీషనర్లు ఖాధర్ మొహియుద్దీన్, వేణుమాధవ్, వెటర్నరీ అధికారి దుర్గాప్రసాద్ రెడ్డి, పలువురు ఉద్యోగులు పాల్గొన్నారు.

## కరీంనగర్‌లో ఘనంగా తెలంగాణ సిద్ధాంతకర్త, ఆచార్య ప్రొఫెసర్ జయశంకర్ 92వ జయంతి వేడుకలు



కరీంనగర్ కార్పొరేషన్, ఆగస్టు 6(ప్రజాజ్యోతి ):- తెలంగాణ సిద్ధాంతకర్త, ప్రొఫెసర్ జయశంకర్ గారి 92వ జయంతి వేడుకలు కరీంనగర్ నగరంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కరీంనగర్ నగరంలోని మదీనా చౌరస్తా, మాంగల్య షాపింగ్ మాల్ సమీపంలో గల ప్రొఫెసర్ జయశంకర్ గారి విగ్రహానికి బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, కరీంనగర్ నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్, మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు పూలమాలవేసి ఘన నివాళు లర్పించారు.. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు,బిజెపి నాయకులు, వివిధ సంఘాల నాయకులు, తెలంగాణ ఉద్యమకారులు మరియు పట్టణ ప్రముఖులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆచార్య జయశంకర్ గారికి శ్రద్ధాంజలి ఘటించారు.

## ఫీజుల బకాయి బీజేపీ లడాయి' బీజేవైఎం ఆందోళన



కొనరావుపేట, ఆగస్టు.6(ప్రజాజ్యోతి)పెండింగ్ స్కాలర్షిప్ ఫీజులను వెంటనే విడుదల చేయాలని బీజేవైఎం జిల్లా అధ్యక్షులు శాఖ రాజిరెడ్డి, అన్నారు. కోనరావు పేట మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలను సందర్శించి విద్యార్థులతో సమావేశమై వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఫీజుల బకాయి బీజేపీ లడాయి అనే నినాదంతో సంతకాల సేకరణ చేపట్టారు. ఈ సందర్భంగా మండల బీజేవైఎం నాయకులు చల్ల జితేందర్ రెడ్డి, మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్‌లో ఉన్న రూ. 15 వేల కోట్ల స్కాలర్షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేసి విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే స్థానిక ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని ముట్టడించడంతో పాటు రాష్ట్రవ్యాప్తంగా ఉధృత ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు, మిర్యాల్ కార్ బాలాజీ, పార్టీ ప్రధాన కార్యదర్శి జలంధర్ యువమోర్చా నాయకులు పొన్నం మహేష్ మెతుకు భాను, అజయ్, అభినయ్, గణేష్ రెడ్డి, మనోజ్‌లి తదితరులు పాల్గొన్నారు

## అతి వేగం బలి తీసుకుంది.. బైక్ ఢీకొని మహిళ మృతి



ధర్మారం,ఆగస్టు6(ప్రజా జ్యోతి): ధర్మారం మండలంలో గురువారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ మహిళ మృతి చెందింది. వివరాల్లోకి వెళితే.. సిరిపురం కుమారస్వామి తన బైక్‌పై గోపాలరావు పేట గ్రామానికి చెందిన రంగు రాజమ్మ (50)తో కలిసి తమ గ్రామానికి వెళ్తున్నారు. ధర్మారంలోని సాయి మణికంఠ స్కూల్ సమీపానికి చేరుకోగా, వెనుక నుంచి మేడారం గ్రామానికి చెందిన సామంతుల అశోక్ తన బైక్‌ను అతి వేగంగా, అజాగ్రత్తగా నడుపుతూ వచ్చి కుమారస్వామి బైక్‌ను ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో రంగు రాజమ్మ రోడ్డుపై పడిపోవడంతో ఆమె తలకు తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే స్థానికులు ఆమెను చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలిస్తుండగా, మార్గమధ్యంలోనే ఆమె మృతి చెందినట్లు సమాచారం. ఈ ఘటనతో ఆ ప్రాంతంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. ప్రమాదానికి సంబంధించి పూర్తి వివరాలు,పోలీసులు నమోదు చేసిన కేసు వివరాలు తెలియాల్సి ఉంది.

## ఆపదలో మిత్రుడికి అండగా స్నేహితులు..



కోనరావుపేట, ఆగస్టు.6(ప్రజాజ్యోతి)కోనరావు పేట మండల కేంద్రానికి చెందిన మందాల దేవయ్య, ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా,. ఆయన చిన్న కుమారుడు సందీప్, 2013, 14 పదవ తరగతి స్నేహితులు. మానవత్వాన్ని చాటుతూ తమ వంతు సహాయంగా రూ. 20,వేల నగదు ఆర్థిక సాయాన్ని కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా మిత్రులు మాట్లాడుతూ, కలిసి చదువుకున్న రోజులలో ఏర్పడిన స్నేహబంధం కేవలం ఆనందాలనుపంచుకోవడానికే కాకుండా, జీవితంలోని కష్టకాలాల్లో కూడా ఒకరికొకరు అండగా నిలవాలని భావిస్తున్నామని తెలిపారు. మిత్రుడి కుటుంబానికి అవసరమైన సమయంలో తోడుగా నిలవడం తమ బాధ్యతగా భావించి ఈ సహాయం అందించినట్లు పేర్కొన్నారు. ఆపదలో ఆదుకునే చేయి కష్టాల్లో తోడుగా నిలిచే మనసే నిజమైన స్నేహానికి నిదర్శనం అని వారు పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో పదవ తరగతి మిత్రులు పాల్గొన్నారు.

# హలో మాల చలో నల్గొండ

### – జాతీయ మాలమహా నాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేడి అంజయ్య



తిమ్మాపూర్, ఆగస్టు 6( ప్రజాజ్యోతి ) కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం మన్నెంపల్లి గ్రామానికి చెందిన జాతీయ మాల మహా నాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేడి అంజయ్య మాట్లాడుతూ ఈనెల 8వ తారీకు జరగనున్న సభను విజయవంతం చేయడానికి జాతీ య ప్రధాన కార్యదర్శి బైరి రమేష్ రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ గోలి సైదులు వీరి ఆధ్వర్యంలో జరగనున్న సభను విజయవంతం చేయాలనీ కోరారు మాల విద్యార్థులు మేధావులు ఉద్యోగస్తులు ప్రజా ప్రతినిధులు కార్మికులు కర్శకులు మహిళలు మాలల పై అన్యాయం జరగకుండా కలసి పోరాటం చేయవలసిన బాధ్యత అందరి పై ఉన్నది అని ఇటీవల వస్తున్న ఉద్యోగ నోటిఫికేషన్ లలో అలాగే కాలేజీ ల్లో యూనివర్సిటీ ల్లో మాల విద్యార్థులకు సీట్లు రాక విద్యార్థుల భవిష్యత్ అంధకారం లో పోతుందనీ రోస్టర్ విధానంను రోస్టర్ పాయింట్ ను పునః సమీక్షారించాలని జాతీయ మాల మహా నాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేడి అంజయ్య మాట్లాడుతూ అన్నీ రాజకీయ పార్టీలు మాలలకు అన్యాయం చేస్తున్నాయని పేర్కొన్నారు.

# మీరట్ జైలు నుంచి కరీంనగర్‌కు దోపిడీ నిందితులు

### – ట్రాన్సిట్ వారెంట్‌పై దోపిడీ కేసు నిందితుల తరలింపు




కరీంనగర్ క్రైం, ఆగస్టు 6, (ప్రజాజ్యోతి): కరీంనగర్ వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన భారీ దోపిడీ కేసులో పోలీసులు కీలక పురోగతి సాధించారు. కేసులో ప్రధాన నిందితులుగా ఉన్న మీరట్‌కు చెందిన తండ్రీకొడుకులను ట్రాన్సిట్ వారెంట్‌పై మీరట్ జిల్లా జైలు నుంచి కరీంనగర్‌కు బుధవారం తీసుకొచ్చారు. వన్ టౌన్ సీఐ రామచందర్ రావు తెలిపిన వివరాల ప్రకారం..కరీంనగర్ వన్ టౌన్ పోలీస్ స్టేషన్‌లో క్రైం నంబర్ 459/2026, సెక్షన్ 310(2) బీఎన్ఎస్ కింద భారీ దోపిడీ కేసు నమోదైంది. ఈ కేసులో ప్రధాన నిందితులుగా ఉత్తరప్రదేశ్‌లోని మీరట్, మదీనా కాలనీకి చెందిన మహమ్మద్ రాజాఉద్దీన్ (44), అతని కుమారుడు మహమ్మద్ అజీమ్ రజా (24) ఉన్నారు. నిందితుల కోసం పోలీసులు గాలింపు చర్యలు చేపట్టగా.. గతంలో మీరట్‌లో నమోదైన హత్య తదితర కేసుల్లో ఇద్దరూ ఈ ఏడాది జూలై 28న సంబంధిత న్యాయస్థానాల్లో లొంగిపోయి, మీరట్ జిల్లా జైలులో రిమాండ్‌లో ఉన్నట్లు కరీంనగర్ పోలీసులకు సమాచారం అందింది. దీంతో కరీంనగర్-1 టౌన్ పోలీసులు కరీంనగర్‌లోని రెండో అదనపు జ్యుడిషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టును ఆశ్రయించి ప్రిజనర్ ట్రాన్సిట్ వారెంట్లు పొందారు. అనంతరం ప్రత్యేక పోలీస్ ఎస్కార్ట్ బృందం మీరట్‌కు వెళ్లి,అక్కడి జిల్లా జైలు అధికారుల నుంచి చట్టపరమైన ప్రక్రియను పూర్తి చేసి ఇద్దరు నిందితులను తమ అదుపులోకి తీసుకుంది. అనంతరం వారిని కరీంనగర్‌కు తరలించి ప్రభుత్వ జిల్లా ప్రధాన ఆసుపత్రిలో వైద్య పరీక్షలు నిర్వహించారు. అనంతరం ఇద్దరు నిందితులను కరీంనగర్ రెండో అదనపు జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టు ఎదుట హాజరుపరిచి రిమాండ్‌కు తరలించినట్లు సీఐ తెలిపారు.

# కరీంనగర్ నగరాన్ని గ్రీన్ సిటీగా తీర్చిదిద్దడమే లక్ష్యం

### -కమిషనర్ ప్రఫుల్ దేశాయ్.



కరీంనగర్ కార్పొరేషన్, ఆగస్టు 6(ప్రజాజ్యోతి ):-కరీంనగర్ నగరాన్ని గ్రీన్ సిటీగా మార్చడమే లక్ష్యంగా అధికారులు, సిబ్బంది సమన్వయంతో కృషి చేయాలని నగరపాలక సంస్థ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ ఆదేశించారు. గురువారం నగరపాలక సంస్థ కార్యాలయంలో వనమహోత్సవ కార్యక్రమాల నిర్వహణ, ప్రణాళికలపై అధికారులతో సమీక్షా సమావేశం జరిగింది. నగరంలో 3.50 లక్షల లక్ష్యాన్ని పూర్తి చేసేలా తీస్కునే చర్యల పై పలు సూచనలు చేస్తూ... ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమీషనర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ... నగరంలో 3.50 లక్షల మొక్కలు నాటి సంరక్షించే లక్ష్యాన్ని పూర్తి చేసేలా అధికారులు, సిబ్బంది తగిన చర్యలు తీస్కోవాలన్నారు. కరీంనగర్ నగరాన్ని గ్రీన్ సిటీగా మార్చాలని.... పచ్చదనం పెంపొందించేందుకు... వన మహోత్సవ కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున చేపట్టాలన్నారు. నగరపాలక సంస్థ ద్వారా గుర్తించిన స్థలాల్లో మియవాకీ, బ్లాక్, ఎవెన్యూ ప్లాంటేషన్ పద్దతుల్లో పండ్లు, పూలు, ఔషద మొక్కలను పెద్ద ఎత్తున నాటి పూర్తి స్థాయి సంరక్షణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. నగర వ్యాప్తంగా నాటిన ప్రతి మొక్కను ఎప్పటికప్పుడు ఆన్ లైన్ పోర్టల్ లో వాటి వివరాలను నమోదు చేసి డిజిటల్ ట్రాకింగ్ ద్వారా సంరక్షణ బాధ్యతలను నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. డివిజన్ల వారిగా ఇంటింటికి పండ్లు, పూలు, ఔషద మొక్కలను ఉచితంగా పంపిణీ చేసి... వాటిని సంరక్షించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నగర వ్యాప్తంగా ఖాళీ స్థలాలు, రోడ్డు డివైడర్లు, ప్రభుత్వ ప్రాంగణాల్లో కూడ పెద్ద ఎత్తున మొక్కలు నాటేందుకు చర్యలు తీస్కోవాలన్నారు. వచ్చే వనమహోత్సవం నాటికి నగరంలో నాణ్యమైన మొక్కల లభ్యత కోసం అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో మరో రెండు నూతన నర్సరీలను ఏర్పాటు చేసి....అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు. నగరాన్ని సుందరంగా, కాలుష్య రహితంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. ఈ సమీక్షా సమావేశంలో అదనపు కమీషనర్ ఆయాజ్, డీఈ వెంకటేశ్వర్లు, హరితహారం ఇంచార్జ్ స్వామీ, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ రమేష్, వనమహోత్సవ సిబ్బంది పాల్గొన్నారు.

# సహకార వ్యవస్థను నిర్వీర్యం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

### – సీపీఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవ రెడ్డి




కరీంనగర్ కలెక్టరేట్, ఆగస్టు 6 (ప్రజాజ్యోతి )రాష్ట్ర ప్రభుత్వం రైతు పరస్పర సహకార సొసైటీలకు ఎన్నికలు నిర్వహించకుండా అధికార పార్టీ నాయకులతో నామినేటెడ్ పాలక మండళ్లను ఏర్పాటు చేయడం ద్వారా సహకార వ్యవస్థను నిర్వీర్యం చేస్తోందని సీపీఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవ రెడ్డి విమర్శించారు. ఈ మేరకు గురువారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. 1964 సహకార సంఘాల చట్టం ప్రకారం ప్రతి ఐదేళ్లకోసారి రైతు పరస్పర సహకార సంఘాలకు ఎన్నికలు నిర్వహించాల్సి ఉండగా, ప్రభుత్వం నిబంధనలను పక్కనబెట్టి నామినేటెడ్ పాలక మండళ్లను నియమించడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని పేర్కొన్నారు. జనాభా ఆధారిత రిజర్వేషన్ల ప్రకారం సభ్యులే రహస్య ఓటింగ్ ద్వారా పాలక మండలిని ఎన్నుకునే విధానం ఉన్నప్పటికీ దానిని అమలు చేయడం లేదని ఆరోపించారు. కరీంనగర్ జిల్లాలో 31 రైతు పరస్పర సహకార సొసైటీల పాలక మండళ్ల పదవీకాలం ముగిసిందని, గతంలో పాత కమిటీలకు ప్రభుత్వం గడువు పొడిగించిందని తెలిపారు. ఇటీవల కొన్ని సొసైటీల్లో అధికార పార్టీ నాయకులతో నామినేటెడ్ కమిటీలను ఏర్పాటు చేయడం సిగ్గుచేటని విమర్శించారు. రైతులకు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా అమలు చేయడం లేదని, రబీ సీజన్ సన్న వడ్ల బోనస్ ఇప్పటికీ రైతుల ఖాతాల్లో జమ కాలేదని ఆరోపించారు. కిసాన్ యాప్ కారణంగా రైతులకు యూరియా సకాలంలో అందడం లేదని కూడా పేర్కొన్నారు. నామినే టెడ్ విధానంలో ఏర్పాటు చేసిన సహకార సొసైటీల పాలక మండళ్లను వెంటనే రద్దు చేసి, అన్ని సహకార సంఘాలకు ప్రత్యక్ష ఎన్నికలు నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని మిల్కూరి వాసుదేవ రెడ్డి డిమాండ్ చేశారు. సహకార వ్యవస్థను బలోపేతం చేసే చర్యలు చేపట్టాలని ఆయన కోరారు.

## అథ్లెటిక్ చాంపియన్‌షిప్ పోటీలకు ఎంపికైన పారమిత విద్యార్థులు




కరీంనగర్ టౌన్, ఆగస్టు 6(ప్రజాజ్యోతి) స్థానిక నగరంలోని పారమిత ఉన్నత పాఠశాల, పారమిత లిటిల్ జీనియస్ విద్యార్థులు అండర్ 6, అండర్ 8, అండర్ 10, అండర్ 14 విభాగాలలో సత్తాచాటి ముగ్గురు విద్యార్థులు బంగారు పథకాలు, ఐదుగురు రజిత పథకాలు సాధించి మొట్టమొదటి తెలంగాణ రాష్ట్ర స్థాయి అథ్లెటిక్ చాంపియన్ షిప్ పోటీలకు అర్హత సాధించారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రశాంత్, కవిత ప్రసాద్ తెలిపారు. ఇటీవల నగరంలోని ప్రాంతీయ క్రీడా పాఠశాలలో జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీల్లో పారమిత ఉన్నత పాఠశాల విద్యార్థులు అండర్ 6, అండర్ 8, అండర్ 10, అండర్ 14 విభాగాలలో తొమ్మిదవ తరగతి చదువుతున్న వి. సిరిచందన జావెలిన్ త్రో విభాగంలో బంగారు పథకం, ఒకటవతరగతి చదువుతున్న గాలి శ్రేయాన్ని 150 మీటర్ల పరుగు పందెంలో బంగారు పథకం, 60 మీటర్ల పరుగు పందెంలో బంగారు పథకం, ఒకటవతరగతి చదువుతున్న ఇల్లందుల అయాన్ బ్రాడ్ జంప్ లో బంగారు పథకం, ఐదవ తరగతి చదువుతున్న ఉమ్మే హని 400 మీటర్ల పరుగు పందెంలో రజిత పథకం, రెండవ తరగతి చదువుతున్న ఆయేషా పర్ వీణ్ 60 మీటర్ల విభాగం పరుగు పందెంలో రజిత పథకం, శనిగరపు తేజవర్దన్ 60 మీటర్ల విభాగం పరుగు పందెంలో రజిత పథకం, శనిగరపు తేజవర్దన్ బ్రాడ్ జంప్ లో రజిత పథకం, ఒకటవతరగతి చదువుతున్న ఆరోహి గోనె 200మీటర్ల పరుగు పందెంలో రజిత పథకం, విలాస్ కస్తూరి 60 మీటర్ల విభాగం లో బ్రాడ్ జంప్ రజితం పథకం, ఒకటవతరగతి చదువుతున్న తన్వి శ్రీ కాంస్య పతకం ఆగస్టు 7.8 తేదీలలో హన్మకొండలోని జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో తెలంగాణ రాష్ట్ర స్థాయి అథ్లెటిక్ అసోషియేషన్ చాంపియన్ షిప్ ఆద్వర్యంలో నిర్వహించే పోటీలలో పాల్గొంటున్నారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర స్థాయి అథ్లెటిక్ చాంపియన్ షిప్ పోటీలకు ఎంపికైన పారమిత విద్యార్థులను పాఠశాల చైర్మన్ డా. ఇనుగంటి ప్రసాదరావు, డైరెక్టర్లు ప్రసూన, రాకేష్, రశ్మిత, అనుకర్ రావు, వినోదరావు, వి.యు.ఎం. ప్రసాద్, హనుమంతరావు, ప్రధానోపాధ్యాయులు ప్రశాంత్, కవిత ప్రసాద్, బాలాజీ, సమన్వయకర్తలు వ్యాయామ ఉపాధ్యాయులు జిలానీ, చామనపల్లి మహేష్, సాదుల రజిత లు అభినందించారు.

## జయశంకర్ సార్ ఆశయాలే తెలంగాణకు మార్గదర్శకం

### – పీసీసీ కార్యవర్గ సభ్యులు, తాటిపర్తి శైలేందర్ రెడ్డి



ఎండపల్లి, ఆగస్టు 6, ప్రజాజ్యోతి తెలంగాణ సిద్ధాంతకర్త, ఉద్యమ స్ఫూర్తి ప్రదాత ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ సార్ జయంతి వేడుకలను ఎండపల్లి మండలంలోని కొండాపూర్ లో ఉమ్మడి వెల్గటూర్ మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు చెన్న కుమారస్వామి ఆధ్వర్యంలో గురు వారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా స్థానిక నాయకులు పిసిసి కార్యవర్గ సభ్యులు , తాజా మాజీ ఉమ్మడి వెల్గటూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తాటిపర్తి శైలేందర్ రెడ్డి విచ్చేసి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జయశంకర్ సార్ చేసిన నిరంతర కృషి, ఆయన అందించిన మేధోబలం, తెలంగాణ సమాజం పట్ల ఆయనకున్న అంకితభావాన్ని ఈ సందర్భంగా పలువురు గుర్తుచేశారు. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమానికి దిశానిర్దేశం చేసిన మహనీయుడిగా జయశంకర్ సార్ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయారని కొనియాడారు. జయశంకర్ సార్ ఆశయాలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో, వార్డు సభ్యులు,ఎమ్మార్పీఎస్ నాయకులు ,అభిమానులు, గ్రామస్తులు పాల్గొన్నారు,

## ఘనంగా మారం జగదీశ్వర్ జన్మదిన వేడుకలు

కరీంనగర్ కలెక్టరేట్,ఆగస్టు 6( ప్రజాజ్యోతి )తెలంగాణ ఉద్యోగుల ఉద్యమ నాయకుడు, టీఎన్జీవోల రాష్ట్ర అధ్యక్షుడు, ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్ మారం జగదీశ్వర్ జన్మదినాన్ని పురస్కరించుకుని గురువారం కరీంనగర్ టీఎన్జీవోల కమ్యూనిటీ హాల్లో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్, టీఎన్జీవోల జిల్లా అధ్యక్షుడు దారం శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి రక్తదాన శిబిరం నిర్వహించారు. అలాగే గర్ల్స్ కళాశాల సమీపంలోని అనాథ చిన్నారులకు నోట్‌బుక్స్, పెన్నులు, పెన్సిళ్లు తదితర విద్యా సామగ్రిని పంపిణీ చేశారు. తెలంగాణ ఉద్యమంలో జయశంకర్ అందించిన సిద్ధాంత బలాన్ని, రాష్ట్ర ఏర్పాటుకు అనంతరం ఉద్యోగుల సమస్యల పరిష్కారంలో జగదీశ్వర్ అందిస్తున్న నాయకత్వాన్ని గుర్తు చేశారు. జయశంకర్ జయంతి రోజునే జగదీశ్వర్ జన్మదినం రావడం తెలంగాణ ఉద్యోగులకు విశిష్టమైన సందర్భంగా అభివర్ణించారు. టీఎన్జీవోల జిల్లా ప్రధాన కార్యదర్శి సంగెం లక్ష్మణరావు స్వయంగా రక్తదానం చేయగా, పలువురు ఉద్యోగులు కూడా రక్తదానంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవోల నాయకులు మడిపల్లి కాళీచరణ్ గౌడ్, ఎడ్ల అరవింద్ రెడ్డి, ముప్పిడి కిరణ్ కుమార్ రెడ్డి,



ఒంటెల రవీందర్ రెడ్డి, రాగి శ్రీనివాస్, గంగారపు రమేష్, హర్మిందర్ సింగ్, ప్రభాకర్ రెడ్డి, మారుపాక రాజేష్ భరద్వాజ్, శ్రీమాన్ రెడ్డి, పోలు కిషన్, నాగరాజు, శారద, సునీత, సరిత, సుస్మిత, శైలజ, నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు కోట రామస్వామి, ప్రధాన కార్యదర్శి శంకర్, మర్రి శ్రీనివాస్, పెండ్యాల కేశవరెడ్డి, లింగయ్య, పూర్ణచందర్ రెడ్డి, జిల్లా ట్రెజరీ అధికారి నాగరాజు, గిరిధర్ రావు, లవ కుమార్, కరుణాకర్, కమలాకర్, శశిధర్, నారాయణ, సాయి, రాజేష్, జీవన్, బైరి శ్రీనివాస్, విజయ్‌తో పాటు హాస్పిటల్ సిబ్బంది, వివిధ ఉద్యోగ సంఘాల నాయకులు, ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## చాకుంటలో తల్లిపాల వారోత్సవాలు



చొప్పదండి, ఆగస్టు 6(ప్రజా జ్యోతి): చొప్పదండి మండలం చాకుంటలో గురువారం తల్లిపాల వారోత్సవాలను నిర్వహిం చా రు. సర్పంచ్ పురం మాధవి మాట్లాడుతూ బిడ్డ పుట్టిన వెంటనే ఇచ్చే ముర్రుపాలు అమృతంతో సమానమని, మొదటి ఆరు నెలలు శిశువులకు తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని సూచించారు. ఇవి పిల్లల్లో రోగ నిరోధక శక్తిని పెంచుతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి వేణు మాధవి, అంగన్వాడి టీచర్లు ఎం. రమాదేవి, పి. నర్సమ్మ పాల్గొన్నారు.

## నాలుగు వరుసల రోడ్డు విస్తరణకు 'హైకోర్టు బ్రేక్'

### – హైకోర్టు కీలక మధ్యంతర ఉత్తర్వులు జారీ

చిగురుమామిడి/ఆగస్టు 07, ప్రజా జ్యోతి, కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం కొత్తపల్లి గ్రామం నుండి సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ వరకు నాలుగు వరుసల రహదారి విస్తరణ వ్యవహారంలో చిగురు మామిడి మండలం సుందరగిరి గ్రామంలో నాలుగు వరుసల రహదారి విషయంలో తెలంగాణ హైకోర్టు కీలక మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నాలుగు వరుసల రహదారి విస్తరణ అంశంపై దాఖలైన రిట్ పిటిషన్లపై బాధితులకు స్టేటస్ కో యధాత స్థితి కొనసాగించాలని ఆదేశిస్తూ హైకోర్టు ఉపశమనం కల్పించింది. మొదట ప్రధాన పిటిషనర్ కందుకూరి లక్ష్మణాచారి, కక్కర్ల బాలయ్య, కెమ్మసాగరం వెంకటయ్య, ఒరుగంటి భారతీ దేవి, వంతడుపుల మల్లయ్య, పిట్టల రమేష్, గైనిశ్రీనివాస్, బోల్లబతిని రాజేశం, మొలుగురి వెంకటాద్రి, వంతడుపుల వినయ్, సిలుమోజు యశోద మొదలైన 11 మంది దాఖలు చేసిన రిట్ పిటిషన్ పై ఆగస్ట్ 4న విచారణ చేపట్టిన హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సూరపల్లి నంద 11 మంది మందికి చెందిన ఆస్తులపై ప్రస్తుతం ఉన్న పరిస్థితి కొనసాగించాలని ఆదేశిస్తూ మధ్యంతర ఉత్తర్వులు స్టేటస్ కో జారీ చేశారు. దీంతో పిటిషన్ బాధితులకు హైకోర్టు తాత్కాలిక రక్షణ కల్పించింది. వాదన ప్రకారం గ్రామ పంచాయతీ కార్యదర్శి కి, సర్పంచ్ కి ఇండ్ల కూల్చివేతపై ఎలాంటి అధికారాలు ఉన్నాయని,గ్రామ ప్రజలకు నోటీసులు జారీ చేశారని తెలిపారు , అధికారులు చట్టబద్ధమైన ప్రక్రియ అనుసరించకుండా తమ అభ్యంతరాలను పరిగణలోకి తీసుకోకుండా, భవిష్యత్తులో 4,6 వరుసల రహదారి నిర్మాణం బైపాస్ ద్వారా రోడ్డు నిర్మిస్తే బాగుంటుందనే విషయం ఆలోచించకుండ , నష్టపరిహారం చెల్లించకుండానే రోడ్డు విస్తరణ పేరుతో తమ ఆస్తులపై చర్యలకు సిద్ధమవుతున్నారని కోర్టు దృష్టికి తీసుకు వెళ్లడం జరిగింది. పిటిషనర్ల తరపున న్యాయవాదులు వి.వెంకట సుబ్రహ్మణ్యం, దాసరి శ్రీనివాస్ రెడ్డి వాదనలు వినిపించడం జరిగింది. భవిష్యత్తులో4,6 వరుసల రోడ్డుకు, నేషనల్ రోడ్డుకు, గ్రీన్ ఫీల్డ్ రహదారికి బైపాస్ రోడ్డు అనుకూలమని ప్రతిపాదన, అదేవిధంగా ఉత్తర తెలంగాణ నుండి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రానికి భవిష్యత్తులో మంచి ప్రధాన రాష్ట్ర, జాతీయరహదారి నిర్మించాలంటే బైపాస్ రోడ్డు ద్వారానే నిర్మించాలని,తగిన నష్టపరిహారం వంటి పలు అంశాలకు ప్రాధాన్యత ఇవ్వాల్సిందేనని హైకోర్టు మధ్యంతర ఉత్తరలు స్పష్టం చేస్తున్నాయని న్యాయవార్గాలు అభిప్రాయపడుతున్నారు.

